SIMULTANEOUSLY PUBLISHED FROM VIJAYAWADA AND MADRAS

ఆంధ్రపత్రిక

Regd. H. No. 506 FOUNDER DESODHARAKA K. NAGESWARA RAO సంపుటం 54, సంచిక 352

విజయవాడ. మంగళవారం 26—3—1968 THE ANDHRA PATRIKA MORNING 6 పుటలు : 12 పైసలు

ఆంధ్రపత్రిక చందా వివరాలు

	మామూలు	విజంటుద్వారా
1 సంవత్సరం	51—00	44—00
6 నెలలు	25—50	22—00
3 నెలలు	12—75	11—00
1 నెల	4—25	3—75

మనేజరు: ఆంధ్రపత్రిక

అందమునకు. నాణ్యతకు. సింగార్ నగల నే! వాడండి! కేటలాగు ఉచితం. సింగార్ గోల్డు కవరింగ్ వర్క్స్ (రిజిస్టర్డు) H.O. మచిలీపట్నం (A.P.)

ఆంధ్ర-ఒరిస్సా సరిహద్దుసమస్య: కేంద్రంసూచనపై ముఖ్యమంత్రి విమర్శ

కోటగ్రామాలు ఆంధ్రప్రదేశ్‌కు చెందినవేనని స్పష్టీకరణ

వివాదాన్ని తిరుగదోడడం ఉభయ రాష్ట్రాల మైత్రికి చెరుపని బ్రహ్మానందరెడ్డి హెచ్చరిక

(ఆంధ్రపత్రిక ప్రతినిధి) హైదరాబాదు మార్చి 25:

ఆంధ్ర, ఒరిస్సా సరిహద్దులను ఉభయులూకలసి సరిచూచుకోవాలని కేంద్రం యిటీవల సూచించినదని, యిలాంటి సూచనద్వారా సరిహద్దు వివాదాన్ని తిరుగదోడడానికి ఉద్దేశించిన ఎలాంటి చర్య అయినా అప్రస్తుతం కాగలదని, రెండు రాష్ట్రాలమధ్య నెలకొనివున్న మైత్రి సంబంధాలు జెడిసి కొట్టుగలవని రాష్ట్ర ప్రభుత్వం కేంద్ర ప్రభుత్వానికి స్పష్టం చేసినదని ముఖ్యమంత్రి శ్రీ కాసు బ్రహ్మానందరెడ్డి నేడు శాసన సభలో తెలియజేశారు.

శ్రీ వావిలాల గోపాలకృష్ణయ్య, శ్రీ మాలే వెంకటనారాయణగార్లు ప్రతిపాదించిన సవరణ తీర్మానంపై ముఖ్యమంత్రి ఒక ప్రకటన చేస్తూ, తాము పైన అంశాన్ని స్పష్టంచేస్తూ కేంద్ర దేశీయాంగమంత్రికి ఒక లేఖను వ్రాశామని చెప్పారు.

కేంద్ర దేశీయాంగమంత్రి దగ్గరనుంచి తదుపరి సమాచారం ఏదీ తనకు అందలేదని ఆయన అన్నారు.

కోటియ (కోట) గ్రామాలగుంపు ఆంధ్రప్రదేశ్ భూభాగంలో పైల్పడుటం ఆంతర్యాగమన్న రాష్ట్రప్రభుత్వం వైఖరిని ఆయన పునరుద్ఘాటిస్తూ ఈ వ్యవహారంలో ఏలాంటి సందేహము లేదన్నారు.

సరిహద్దు నిర్ధారకసంఘం నియామకం విషయమై కేంద్రాన్ని యిద్దరంకలిసి కదిలించాలని 1967 జూన్‌లో ఒరిస్సాముఖ్యమంత్రి చేసిన సూచనను రాష్ట్రప్రభుత్వం తిరస్కరించినదని ఆయన చెప్పారు.

ఒరిస్సాప్రభుత్వం ఆమోదంతో ప్రత్యేకంగా గుర్తింపబడిన రెండు రాష్ట్రాల మధ్య సరిహద్దుప్రకారం, ఈ కోటగ్రామాలు నిస్సందేహంగా ఆంధ్రప్రదేశ్‌లోనే వున్నాయని ఆయన అన్నారు.

ముఖ్యమంత్రి తెలపడంవల్ల అయన ప్రకటనను రెవిన్యూమంత్రి శ్రీ వి. బి. రాజు సభలో చదివారు.

ముఖ్యమంత్రి ప్రకటన పూర్తి పాఠం యిది—

"కోటియ" అనే పేరుల గ్రామం తమదని ఒరిస్సాప్రభుత్వం 1955లో వాదించింది. కాని 1957 ఫిబ్రవరి నాటికి మొత్తం పది గ్రామాలవున్న "కోటియా గ్రూపు" యావత్తూ కూడా తమదేనని వారు వాదించడం ప్రారంభించారు. 1942లో ఒరిస్సా ప్రభుత్వం అనుమతితో ఉభయరాష్ట్రాలమధ్య నిర్ణయించబడిన సరిహద్దుప్రకారం, ఈ గ్రామాలు ఆంధ్రప్రదేశ్‌లో భాగమని ఒరిస్సా ప్రభుత్వానికి తెలియపర్చడం జరిగింది. ఒరిస్సా ముఖ్యమంత్రులుగా వచ్చినవారితో దీర్ఘకాలం ఉత్తరప్రత్యుత్తరాలు జరపడంవల్ల ఎలాంటి ఫలితమూ చేకూరలేదు. ఇదిలావుండగా ఈ గ్రామాల పరిపాలన విషయంలో ఒరిస్సా అధికారులు నిరంతరం జోక్యం చేసుకొంటున్నట్లు మన అధికారులు తెలియజేశారు. దానిపై 1965 ఏప్రిల్ 14 వ తేదీన అప్పటి ఒరిస్సా ముఖ్యమంత్రితో బలిమెలివద్ద నేను ఈ విషయాన్నిగురించి చర్చలు జరిపాను. యథాపూర్వస్థితిని పాటించాలని ఈ చర్చల్లో అంగీకరించడం జరిగింది. అయినా ఒరిస్సా అధికారులుఈ గ్రామాలపరిపాలనలో ఒరిస్సాఅధికారులు జోక్యం చేసుకొంటూ వున్నారు. ఈ గ్రామాలపై మనఅధికారులు పరిపూర్ణ సమర్థవంతంగా పరిపాలన నిర్వహణను కొనసాగించడానికి వీలుగా ఈ క్రింది చర్యలను తీసుకొన్నాము.

(1) పెద్దయెత్తున రహదారులను నిర్మించడం (2) సమగ్రమైన పోలీసు స్టేషన్‌ను ఏర్పాటు చేయడం (3) వ్యవసాయ ప్రయోజనం కోసం గ్రాంట్లను మంజూరు చేయడం (4) ఒక రెవిన్యూ ఇన్‌స్పెక్టర్ పదవిని

(మిగతా 5 వ పేజీలో)

రాజధానిలో దేశోద్ధారకుని పేరిట స్మారక మందిరం

విజయవాడ స్టేషన్ ఎదుట విగ్రహం: శత జయంతి ఉత్సవసంఘం నిర్ణయాలు

(ఆంధ్రపత్రిక ప్రతినిధి)

హైదరాబాదు, మార్చి 25: రాజధాని నగరంలో దేశోద్ధారకుని పేరిట అర్థమైన చక్కని స్మారక మందిరాన్ని నిర్మించడానికి, నగరంలో నిర్మించే కొత్త కాలనీకి వారి పేరు పెట్టడానికి దేశోద్ధారక శతజయంతి ఉత్సవ సంఘం వారు నేడు తీర్మానం చేశారు.

ఈ సంఘం ఈ నేల సచివాలయం శాసన సభలోని ముఖ్యమంత్రి గదిలో శతజయంతి ఉత్సవ సంఘ అధ్యక్షులు శ్రీ కాసు బ్రహ్మానందరెడ్డి అధ్యక్షతన సమావేశమైనది.

మే 6 వ తేదీన శత జయంతి ఉత్సవ సభలు రాష్ట్రవ్యాప్తంగా జరపాలని, అవాడు రాజధానినగరంలో రవీంద్రభారతిలో దేశోద్ధారక సంస్మరణ సభ జరపాలని తీర్మానించారు.

దేశోద్ధారక నిధికి రు 1 లక్ష వసూలు చేయాలని గూడా తీర్మానించారు.

దేశోద్ధారకుని పేరిట ఆంధ్ర, శ్రీ వేంకటేశ్వర, ఉస్మానియా విశ్వవిద్యాలయాలలో నత్తికా రచన మీద తెలుగులో ప్రతిభావంతుడైన ఉత్తమ విద్యార్థికి బంగారు పతకాలు ఇవ్వాలని తీర్మానించారు.

విజయవాడలో రైల్వేస్టేషన్‌కు ఎదురుగా శ్రీ దేశోద్ధారకుని విగ్రహాన్ని ప్రతిష్ఠించాలని గూడ తీర్మానించారు.

ఈ సమావేశానికి శ్రీ తెన్నేటి విశ్వనాథం, ప్రదేశ్ కాంగ్రెసుఅధ్యక్షులు శ్రీ కాకాని వెంకటరత్నం, శ్రీ కాట్రగడ్డ రాజగోపాలరావు, శ్రీ గౌతు లచ్చన్న, సి. ఏ. హెచ్. రావు హాజరయ్యారు.

రాజధాని నగరంలో దేశోద్ధారకుని పేరిట స్మారకమందిరాన్నినెలకొల్పు సత్రిత్రా రచయితల సంఘం వారు కృషి చేస్తున్నారు.

ఇంతవరకు రు. 10 వేలు వసూలుచేశారు.

—o:o—

రు 53 కోట్లు అదనపు పద్దులు

రాష్ట్ర శాసనసభ ఆమోదం

(ఆంధ్రపత్రిక ప్రతినిధి)

హైదరాబాదు మార్చి 25: 1967—68 సంవత్సరమునకు రు. 53 కోట్లు అదనపు పద్దులకు శాసనసభవారు ఈ నేల ఆమోదం తెలిపారు.

శ్రీ గౌతులచ్చన్న బడ్జెట్‌లో చూపకుండా అదనంగా వ్యయం చేయడం తప్పన్నారు. 71 వేల రూపాయల పరిధు నొత్తాలు కొట్టివేయడం పాడిగాదన్నారు. 200 కోట్ల రూపాయలు బడ్జెట్‌లో 71 వేలు హెచ్చుగాదని ముఖ్యమంత్రి శ్రీ కాసుబ్రహ్మానందరెడ్డి అన్నారు.

శ్రీ వావిలాల తెలుగును అధికార భాషచేసే చర్యలు గట్టిగా తీసుకోవాలని కోరారు.

మంత్రి శ్రీ నరసింగరావు ఈ విషయమై ప్రభుత్వం పైపు మిషనులు, లైనో పైపు మున్నగు వసులన్నీ శ్రద్ధగా చేస్తోందని చెప్పారు. ఈ శాఖలో తరచు మార్పులు చేయబోమని ముఖ్యమంత్రి అన్నారు. బంజరు భూముల పంపకం సిబ్బంది కాలం పాడిగించామనీ ఏడాది ఒకేసారి పాడిగిస్తే చురుకుగా పని జరగదని ఆయన అన్నారు.

సభాపతి సమావేశాన్ని రేపు ఉదయం 8—30 గంటలకు వాయిదా వేశారు.

—o:o—

పాండిచ్చేరి సభాపతి

మాజిక్ వాసగరెడ్డియార్ ఎన్నిక

పాండిచ్చేరి, మార్చి 25 : పాండిచ్చేరి శాసనసభ సభాపతిగా కాంగ్రెస్ అభ్యర్థి మాజిక్ వాసగరెడ్డియార్ 2 వోట్ల మెజారిటీతో ఎన్నికైనారు.

ఈయనపేరును ముఖ్యమంత్రి శ్రీ వెంకట సుబ్బారెడ్డియార్ ప్రతిపాదించారు.

ప్రత్యర్థి తిల్లై కనకరాజు పేరును ప్రతిపక్షం తరపున ఎడ్వర్డ్ గోబర్ట్ ప్రతిపాదించారు.

చిన్న తరహా ప్రాజెక్టులు

నిర్మాణం త్వరలో పూర్తి: అసెంబ్లీలో సిద్ధారెడ్డి ప్రకటన

హైదరాబాదు, మార్చి 25: ఇంజనీర్లపై ఇంపేక్షాత్రం శ్రద్ధపెంచి చేయబోమని నీటి పారుదలశాఖామంత్రి శ్రీ లింగం సిద్ధారెడ్డి నేడు రాష్ట్ర శాసనసభలో హామీ నిచ్చారు. తమ శాఖ పద్దుపై జరిగిన చర్చకు శ్రీ సిద్ధారెడ్డి సమాధానమిస్తూ ఇటీవల జరిగిన శాసన సభ్యుల సిటీ పారుదలశాఖ అధికారుల సమావేశంలో నిర్మాణంలోవున్న చిన్నతరహా ప్రాజెక్టులన్నీ పరిశీలన జరిగిందని, అలాంటి ప్రాజెక్టులు మూడు నెలల్లోగా పూర్తి చేయడానికి వీలయినవాటికి హెచ్చు ప్రాధాన్యాన్నివ్వాలని నిర్ణయించడం జరిగిందని చెప్పారు.

ఈ ప్రాజెక్టుల నిర్మాణాన్ని పూర్తి చేయడానికి 180 లక్షల రూపాయలు ఖర్చు అవుతున్నదని వాటివల్ల 90 వేల ఎకరాలకు నీటి సౌకర్యం సమకూరినట్లే కానీ మేకాకుండా 86 వేల ఎకరాలు సాగులోనికి రాగలవని ఆయన తెలిపారు.

వరదల నివారణకు మిత్రా సంఘం నివేదికలు అమలు జరపాలని ప్రభుత్వం నిర్ణయించినదని ప్రయోజనం సన్నగిల్లకుండా చూడాలని నిశ్చయించినదని, ఈ సమస్యపై 27 కోట్ల రూపాయల ఆదాయం రాగలదని ఆయన తెలిపారు.

భారత్‌కు రష్యాచే నికెల్ సప్లయి

న్యూఢిల్లీ, మార్చి 25: భారత్‌కు టాలుగు వందల టన్నుల నికెల్ లోహం సరఫరా చేయడానికి సోవియట్ యూనియన్ అంగీకరించింది. అత్యంత ప్రధానమైన యీ లోహం యిప్పుడు ప్రపంచమంతటా కొరతగా వున్నది.

ఆంధ్ర కేసరి నిస్వార్థ దేశసేవ

సభాపతి సంజీవరెడ్డి శ్రద్ధాంజలి: హైదరాబాదులో విగ్రహావిష్కరణ

("ఆంధ్రపత్రిక" ప్రతినిధి) హైదరాబాద్, మార్చి 25:

దేశమంటే ప్రజలు, ప్రజలంటేనే దేశం అని భావించి దేశాన్ని నడిపించిన మహనీయుడు ప్రకాశం అని, ఆయన అడుగుజాడలలోనే మనం నడిచి స్వార్థరహితులమై వర్తించాలని లోక్‌సభ సభాపతి శ్రీ నీలం సంజీవరెడ్డి నేడిక్కడ శ్రీ ప్రకాశంపంతులు విగ్రహాన్ని శాసనసభ ఎదురుగా ఆవిష్కరిస్తూ అన్నారు.

దేశంలో ఉన్న అన్ని రాష్ట్రాలలోనూ శక్తివంతంగా బలంగా నడుస్తున్న ఆంధ్రప్రదేశ్ రాష్ట్రం యొక్క ముఖ్యమంత్రి శ్రీ బ్రహ్మానందరెడ్డి నాయకత్వాన్ని అన్ని పార్టీల వారూ బలపరిచి రాష్ట్రానికి శ్రేయస్సు కలిగించమని లోక్‌సభాపతి ఉద్బోధించారు.

ఈ విగ్రహావిష్కరణోత్సవానికి ముఖ్యమంత్రి శ్రీ కాసు బ్రహ్మానందరెడ్డి అధ్యక్షత వహించారు.

శ్రీ ప్రకాశంగారి నిలువెత్తు కంచు విగ్రహాన్ని శిల్పి శ్రీ నాగప్ప తయారు చేశారు.

ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వం దానిని చేయించి మన సొంత సంస్థానానికి సమర్పించింది.

ధైర్య సాహసాలతోత్యాగంతో శ్రీ ప్రకాశం మేటి నాయకుడనీ ఆయనకు ఎవరూసాటిలేరనీ ముఖ్యమంత్రి శ్రీ బ్రహ్మానందరెడ్డి తెలిపారు.

రాజకీయాలలో తమను ఒక మెట్టుఎక్కించిన మహనీయుడు శ్రీ ప్రకాశం అని ముఖ్యమంత్రి అన్నారు. మద్రాసులో స్టెమన్ కమిషన్ వచ్చినప్పుడు (బిటిష్ ఏలరుగులకు తొమ్మిదూపి ఆంధ్రకేసరి అని బిరుదు నార్పించిన ఆంధ్రవీరుడు అని ముఖ్యమంత్రి జోహారు అర్పించారు.

మద్రాసు ప్రభుత్వం మద్రాసులో నా కొల్పు దలిచిన శ్రీ ప్రకాశం విగ్రహాన్నిహైకోర్టు ప్రాంతంలోనే ప్రతిష్ఠించితే బాగుంటుందని ముఖ్యమంత్రి సూచించారు.

శాసన మండలి అధ్యక్షుడు శ్రీ గొట్టిపాటి బ్రహ్మయ్య మాట్లాడుతూ శ్రీ ప్రకాశం ఆంధ్రకేసరిగాదు భారత కేసరి అని అన్నారు.

రాష్ట్ర శాసన సభలోని ప్రతిపక్ష నాయకుడు శ్రీ గౌతులచ్చన్న మాట్లాడుతూ శ్రీ ప్రకాశంగారి ధైర్యసాహసాలు లక్ష్యశుద్ధియుక్త జోహార్లు అర్పిస్తూ ప్రకాశం చరిత్రను ఆంధ్ర చరిత్ర అని అన్నారు.

లోక్‌సభ సభ్యుడు శ్రీ తెన్నేటి విశ్వనాథం మాట్లాడుతూ ప్రకాశంగారి ధైర్యసాహసాలు ఉన్న రోజులలో రాష్ట్రంలోని అందరినీ కలుపుకొని ఆకర్షించ గలిగినట్లు యీ నాడు సా విగ్రహావిష్కరణ రోజున కూడా అన్ని పార్టీ

(మిగతా 2 వ పేజీలో)

68-69 బడ్జెట్: అసెంబ్లీ ఆమోదం

(ఆంధ్రపత్రిక ప్రతినిధి)

హైదరాబాదు, మార్చి 25:—1968—69 సంవత్సరము సుంకాలు జీతాలు, రాజధాని సిబ్బంది, సీటిపారుదల, పురపాలక, పంచాయితీ రాజ్యం జన సంబంధం పద్దుల వ్యయానికి యివ్వాళ శాసన సభవారు ఆమోదం తెలిపారు. శేషించిన పద్దులన్నింటిని సభాపతి శ్రీ బి. వి. సుబ్బారెడ్డి వరుసగా సభవారి ఎదుట పెట్టి వారి ఆమోదాన్ని పొందారు.

రహదారుల శాఖా మంత్రి శ్రీ జె. వి. నరసింగరావు మాట్లాడుతూ మూడవ ప్రణాళికలో 895 లక్షల రూపాయిల విలువ గల 1687 మైళ్ల రస్తా వేశారనీ, డబ్బు కొరత వల్ల యింకా హెచ్చు చెయ్యలేకపోయ్యారనీ చెప్పారు.

1160 బలహీనంగా ఉన్న పంతెనలను బాగు చేయటానికి 445 లక్షల రూపాయిలు కావాలనీ అందుకు కేంద్ర సహాయాన్ని అర్థించామనీ చెప్పారు.

రాయలసీమలో 80 శాతం, అందులో అనంతపురం జిల్లాలో 91 శాతం రస్తాలు తారు వేశారనీ, రాయలసీమలో రస్తాలు బాగుండలేదనటం సబబుగాదనీఆయన అన్నారు. ఇంకా పర్కారు జిల్లాలో 64 శాతం, తెలంగాణాలో 44 శాతం తారు వేశారనీ రాయలసీమ వారికెట్టి ఫిర్యాదు ఉండనవసరం లేదనీ మంత్రి చెప్పారు.

మిన్యంలో నాల్గవ ప్రణాళికలో 220 లక్షల రూపాయిలు రస్తాల కవసరమై ఉండగా 89 లక్షల రూపాయిలు మాత్రమే కేటాయించారనీ మిగిలినవి కూడా కేంద్ర సహాయాన్ని అర్థించామనీ మంత్రి అన్నారు. ఇది వరకు 250 మైళ్ల దాకా రస్తాఅక్కడ వేశామన్నారు.

సుంకరకట్టు 48 వేల క్యూసెక్కులఅపూర్వ నరద వచ్చి కూలిపోయిందనీ తాను వెళ్లి కనుక్కోగా చెప్పారనీఅయితే దానికి కారకులెవరో కనుక్కొని కారకులైన వారిపై తగు చర్య ప్రభుత్వం తీసుకుంటుందన్నారు.

ఉద్యోగాలు పోయిన యింజనీర్లకు ఉద్యోగాలు యిప్పించటానికి పి. డబ్ల్యు. డి. మామూలు పనులు ఆరు లక్షల రూపాయిల వరకు, 5 లక్షల రూపాయిల వరకు భవన నిర్మాణం కాంట్రాక్టులు యివ్వబడినవని యిందు వలన ప్రభుత్వానికి 66 శాతం ఖర్చు తగ్గగలదనీ మంత్రి అన్నారు.

పంచాయితీ రాజ్యశాఖా మంత్రి శ్రీ తోట రామస్వామి పంచాయితీరాజ్యశాఖ వ్యవస్థలు ఉండి తీరుతాయని యిందులో దుబారా అవు

(మిగతా 2 వ పేజీలో)

వైద్య కళాశాలల్లో మార్పులు ప్రాతిపదికగా ప్రవేశం

పస్తుత పద్ధతికి వచ్చేఏడు స్వస్తి: శాసన సభలో వైద్యశాఖ మంత్రి ప్రకటన

(ఆంధ్రపత్రిక ప్రతినిధి)

హైదరాబాదు, మార్చి 25: వచ్చే విద్యా సంవత్సరంనుండి రాష్ట్రంలోని వైద్యకళాశాలల్లో విద్యార్థులప్రవేశం కొరకు ప్రస్తుతం అమలులో ఉన్న ఉపప్రాంత జనాభా ప్రాతిపదికకు స్వస్తి చెప్పబడుతుందని, మార్కుల ప్రాతిపదిక పైనే విద్యార్థులను తీర్చుకోవడం జరుగుతుందని, ఆరోగ్య వైద్యశాఖామంత్రి శ్రీ పి. వి. నరసింహారావు నేడు శాసనసభలో వెల్లడించారు.

మద్రాసురాష్ట్రంలో అమలులో ఉండిన ఉపప్రాంత జనాభా ప్రాతిపదికపై వైద్యకళాశాలల్లో ప్రవేశమిచ్చే పద్ధతి రాజ్యాంగవిరుద్ధమని, సుప్రీం కోర్టు తీర్పు చెప్పినప్పుడు మన రాష్ట్రంలో ప్రస్తుతం అమలులో ఉన్న పద్ధతిని, సుప్రీంకోర్టు తీర్పుకు అనుగుణంగా సవరించవలసిన అవసరం ఏర్పడిందని మంత్రి అన్నారు.

అయితే ప్రస్తుత పద్ధతిని ప్రవేశపెట్టకపూర్వం అమలులో ఉన్న ప్రాంతాలవారీగా

(మిగతా 2 వ పేజీలో)

మనసు యిచ్చి, మనసు పుచ్చుకొన్నారాయన. నన్నే పెళ్లిచేసి కొంటానన్నారు. ఒకసారి యింటికి వెళ్లి యీవార్త తన తల్లికి. తండ్రికి చెప్పి వస్తానని బయలుదేరారు. కాని యీలోగా యిక్కడ పిన్ని, సిద్ధాంతి కలసి నాటకం ఆడి, నన్ను ఆవడ్డీ వ్యాపారి లింగరాజుకిచ్చి ముడిపెట్టాలని ముహూర్తంపెట్టించారు. వేళమించి పోతుంది. నేనేం చేయాలి? తిక్కశంకరయ్య చూసి మీరే చెప్పండి

-సుశీల

కమనీయమైన హాస్యరస చిత్రం

డి.వి.యస్. ప్రొడక్షన్స్

తిక్కశంకరయ్య

దర్శకత్వం: డి. యోగానంద్ నిర్మాత: డి.వి.యస్.రాజు

మార్చి 29 ఉదయం ఆటతో ప్రారంభం!

VIJAYA

సందేశంతోపాటు వినోదం కూడా నేదబుత్తే, ఉత్తమ చిత్రం.

విజయ సురేష్ కంబైన్స్

పాపకోసం

నిర్మాత డి.రామానాయుడు దర్శకత్వం జి.వి.ఆర్.శేషగిరిరావు

VIJAYA

మనవి

సోదరి సోదర ఉపాధ్యాయులకు నమోవాకములు

మిత్రుల, పెద్దల కోరికలను పురస్కరించుకొని మరగుంటూరు జిల్లా ఉపాధ్యాయ నియోజక వర్గంనుండి ఆంధ్రప్రదేశ్ శాసనమండలికి స్వతంత్ర అభ్యర్థిగా పోటీచేయ దలచితిని.

నేను గత దశాబ్దమునుండి ఉపాధ్యాయసంఘముల కార్యకలాపములయందు అనుభవము గలవాడను. విద్య, ఉపాధ్యాయుల సమస్యల పరిష్కారమునకు కృషిచేయ సంకల్పించితిని. కనుక తమ మొదటి ఓటును ఇచ్చి నన్ను గెలిపింప ప్రార్థన.

భవదీయుడు,

పెదనందిపాడు 25-3-68 } డి. ఎస్. మల్లికార్జునరావు, బి.ఎ., బి.యిడి. జిల్లా పరిషత్ హైస్కూలు.

మిక్కిలి తగ్గింపు ధరలలో అమ్మకం

Chellarams

చెల్లారామ్స్

181, మౌంట్ రోడ్, మద్రాస్-2 & 36, వాలాజా రోడ్, మద్రాస్-2. నందు విక్రయింపబడును.

25% నుండి 50% వరకు ఆదాచేసికోండి!

ఇండియాలోని మా బ్రాంచి లన్నింటిలోనుండి మిగులు వస్త్రములు, రెడీమేడ్ ఉడుపులు విక్రయింపబడును.

Stronachs KC-259 TBL

ఇప్పటి అవసర ఆకర్షణ: ప్రత్యేకమైన జాలబీ టయింగ్ ఫేబ్రిక్స్ 20% తగ్గింపు ధరలలో లభించును.

ట్రాన్సిస్టర్

రు. 285 నెం. జపిన్ మోడల్ డబుల్ స్పీకర్ ఆల్‌వేర్ట్ ట్రాన్సిస్టర్ నగదు కొరకు అంపే చెప్పు ?

వివరములకు :

Capital Traders (Pvt) Box 1477, Delhi—6.

ట్రాన్సిస్టర్

రు. 20/— కే ట్రాన్సిస్టర్ కొనుక్కోండి. మన్నికైన రు. 20/—తో, ఆల్ వేర్ట్ 3 బ్యాండ్, ట్రాన్సిస్టర్ కరువైన్నవి రేటుకు పంపబడును. మీ ఆర్డరు ఇంప్రెషంలో వేడే ప్రాయండి. Ceylon Traders. A.P.) Pos Box 1257, Delhi-6.

ప్రకటన

నేనున్నూ, ఇంకా కొంత మంది ప్రొద్దుటూరు శ్రీ విజయకుమార్ ఫిక్చర్ పాలస్ వినిమాహాలు ప్రాచ్యులుటరుగావున్న వి.యం. సూర్యానారాయణ సుబ్బారెడ్డి పురుష్ వి.యం. సుబ్బారెడ్డికి యుత్రిహోటుల్ నవర్ ఆఫ్ అటార్నిని యిచ్చి ప్రొద్దుటూరు సబ్‌రిజిస్ట్రారుగారి ఆఫీసులో 13—9—1963వ తేదీన 40/63నెంబరుగా రిజిష్టరు చేయించి వుండినాము. సదరు నవర్ ఆఫ్ అటార్నిని నేను 4—1—68వ తేదీన రద్దు పర్చినాను. కనుక ఆతను నా తరపున ఏజంటుగా వుండుటకు అర్హుడుకాడనియు, ఆతను చేయు ఏకార్యములకు నేను బాధ్యుడుకాననియు ఇందుమూలముగా అందరికి తెలియజేయడమైనది.

ఎ. యం. సుబ్బారెడ్డి, ప్రొద్దుటూరు, కడప జిల్లా, ఆంధ్రప్రదేశ్.

భాభా ఆటమిక్ రిసెర్చి సెంటర్

ట్రాంబే, భాభా ఆటమిక్ రిసెర్చి సెంటర్ పర్చేస్ & స్టోర్సు డివిజన్ అధికారి చే ప్రెసిడెంట్ ఆఫ్ ఇండియా తరపున ఈ క్రింద పేర్కొనబడిన టెండర్లు కోరబడుచున్నవి.

1 BARC/P/MIL/1259 ఆఖరు తేది 19-4-68. పీపుల్స్ స్టీయిన్ లెస్ గొట్టము ఇన్ AISI. 304 లేక అందుకు సమానము పరిమాణము : ఎన్.బి 25mm. 245 మీటర్లు. 245 ఎన్ బి 50mm. 305 మీటర్లు. పీపులెస్ స్టెయిన్‌లెస్‌స్టీల్ గొట్టము ఇన్ AISI 316 లేక అందుకు సమానము పైప్ ఎన్. బి. 100mm 3 మీటర్లు. 150 mm. 3 మీటర్లు.

2, BARC/P/NFC/117— ఆఖరు తేది 29-4-68 సుమారు 4 కేజీలు/ పీపు. ఇదివరకు ఒప్పిడిలో కంప్రెస్డ్ గాలి కొరకు మూసా లేదు. దుమ్ము, వగైరాలను తొలగించుటకు ఏర్‌లైన్ ఫిల్టర్స్ మార్చు కొరకు ఫిల్టర్స్ యిలిమెంట్స్‌తో. పరిమాణం 25 ఎం.ఎం. పొడవు 12 ఎం.ఎం.

3 BARC/P/NFC/118— ఆఖరు తేది 29-4-68. డ్రైజెర్ కొరకు ఫిల్టర్ ఎలిమెంట్ ప్రెషర్ మెటాలిక్ సెట్రిఫుగల్ బోర్. 50 నెంబర్లు పరిమాణం ఎం ఎం. ఆపరేటింగ్ ఒత్తిడి 10, 5 20 కేజీలు/ఎం. చదరం.

4 BARC/P/NFC/119— ఆఖరు తేది 30-4-68. 440 వాల్టు బై 3 ఫేజ్ 50 సైకిల్స్ మీద గీర్సు లేకుండా సైరెక్ట్ డ్రైవ్ 960 ఆర్.పి.ఎం. వేగంతో పనిచేసు కొనతలో పనిచేయుటకు. బాల్ బేరింగులతో పూర్తిగా మూయబడిన పోర్టబుల్ అక్షటిలు. 21 నెంబర్లు.

5. BARC/P/NFC/120— ఆఖరు తేది 30-4-68. అనేక సైజులు మార్చుకునే పాల్యులు 150 నెంబర్లు. ట్రాన్సిస్టర్ చేయబడి స్టాంగ్ ఇంపల్లతో పనిచేయుటకు సమానాలే. చదివిన క్రమ పద్ధతిలో ఇయ్యబడినవి ప్రీన్ ఇయా మరియు వాల్వ్ బాడీ సిం/ఎం ఎస్. వంతుగా పూర్తి చేసియుండవలెను.

ఎన్నికైన:— అర్హతగల అభ్యర్థులను షెడ్యూల్ కులములు/తెగల కేటాయింపులు పోను, యోగ్యతమనరించి, ఇంటర్మీడియేట్ సైన్స్ లేక సమాన పరీక్షలో పొందిన మార్కులు మరియు పొందు అర్హతలకు, క్రీడలో ప్రాధిన్యతనుకన్పు బోనస్ మార్కుల మొత్తం ప్రాతిపదికపై ఎన్నిక చేయుదురు.

శిక్షణ:— ఎన్నికైన అభ్యర్థులకు 9 నెలల శిక్షణ యివ్వబడును. శిక్షణకాలములో నెలకు రు. 80/— వంతున అలవెన్సు యివ్వబడును.

అభ్యర్థులు ఏ పోస్టాఫీసులోకాని 5/— రూ.లు చెల్లించి పొందిన క్యాష్‌సర్టిఫికేటు జిల్లా మేనేజరు, టెలిఫోన్స్, హైదరాబాద్—33 వారికి దాఖలుపర్చి నిర్ణీత దరఖాస్తు ఫారములు పొంది, వాటిపైన దరఖాస్తు పంపవలయును.

షెడ్యూలు కులములు/తెగల అభ్యర్థులు దరఖాస్తు రుసుముక్రింద రు. 1—25 లు చెల్లించవచ్చును. ఈ రుసుమును మనిఆర్డరు ద్వారాను, పోస్టలుఆర్డరు ద్వారా లేక చెక్కుల ద్వారా పంపిన అంగీకరించరు. పూర్తిచేసిన దరఖాస్తులు అవసరమైన డాక్యుమెంట్లతో సహా సరాసరిగా లేక సమానమందిలి ఎంప్లాయ్‌మెంట్ ఎక్స్‌ఛేంజీలద్వారా లేక ఇదివరకే కేంద్ర ప్రభుత్వ సర్వీసులో పున్నట్లయితే తమ కార్యాలయ అధికారిద్వారా జిల్లా మేనేజరు వారి కార్యాలయము, టెలిఫోన్స్, హైదరాబాద్—33 వారికి 1968 ఏప్రిల్ 20వ తేదీకి మించకుండా పంపవలెను. సక్రమముగా లేని మరియు గడువుమించి దాఖలైన దరఖాస్తులు నిరాకరించెదరు.

davp—711(79)/67

స్పెషల్ ఫారెస్టు డివిజన్, చంద్రపూరు డిపోలో వి కలప వేలము అమ్మకము నోటీసు

ఈ క్రింద తెలుపబడిన డిపోలలో ప్రోగు పెట్టబడియున్న కలపను, ఆడపల్లి డిపోలో, లాట్లు వారిగా బహిరంగ వేలములో, 1968 ఏప్రిల్ నెం 22, 23, 24 తేదీలలో ప్రతి దినము మధ్యాహ్నము 11 గంటల నుండి విక్రయించబడునని యీ ప్రకటన ద్వారా అందరి యెరుక నిమిత్తమై తెలియ జేయడమైనది.

పరున నెం.	వివరములు	డిపో పేరు	సుమారు పరిమాణం	వేలం తేది
1.	డిపో లాట్లు—టేకు గుండ్రని మొద్దులు	అడవల్లి	40,000 ఘ.అ.	68 ఏప్రిల్ 22,23,24 తేదీలు
2.	డిపో లాట్లు—వేలు జాతి ఇంజలి	టిటో	1,00,000 ఘ.అ.	
3.	డిపో లాట్లు టేకుబిల్లీలు	టిటో	5,000 నెంబర్లు	
4.	వంట చెరకు లాట్లు			
	కంపార్టు మెంటు నెం.17		5670 నెంబర్లు	మార్కండ
	" 7		9129 "	ఘాట్
	" 8		7029 "	ఘాట్ రేంజీలు

కావలసిన యితర వివరములు డిస్ట్రిక్టు ఫారెస్ట్ ఆఫీసర్, స్పెషల్ ఫారెస్ట్ డివిజన్, చంద్రపూరు వారి ఆఫీసునుండి, పని దినములందు పని వేళలలో పొంద వచ్చును.

స్పెషల్ ఫారెస్టు డివిజన్, చంద్రపూరు. } యు. బి. పాటిల్, డివిజనల్ ఫారెస్టు ఆఫీసరు.

అనంతపూరు మునిసిపాలిటీ

టెండరు నోటీసు

ఈ క్రింద తెలిపిన పనులకు రిజిస్టర్డు కంట్రాక్టర్లు మరియు ప్రఖ్యాత ఫరములు నుండి 15—4—1968 తేది సా: 4 గంటల వరకు సీల్డు టెండర్లు అందుకొనబడి, అదే దినం సా: 4—30 గంటలకు తెరువబడును. టెండరు షరతులు, షెడ్యూల్సు వగైరాలు మునిసిపల్ ఇంజనీరు నుండి 11—4—68 తేదీ నుండి 13—4—68 వరకు పని దినములలో పొందవచ్చును.

పనిపేరు:— రాజేంద్ర మునిసిపల్ హైయ్యర్ సెకండరీ స్కూలు బిల్డింగు గ్రౌండు ఫ్లోరు నిర్మించుట.

పని సుమారు విలువ: రు. 1,61,000.
టెండరు డిపాజిట్టు: రు. 8,050.
టెండరు షెడ్యూలు ఖరీదు: రు. 15.
పని పూర్తి చేయుకాలం: ఒక యేడాది.

అనంతపూరు, 21—3—68. } ఏ. సుబ్బారావు, మునిసిపల్ శిక్షకుడు.

హైదరాబాద్ టెలిఫోన్ జిల్లా

హైదరాబాద్ టెలిఫోన్ జిల్లాలో రు. 150—5—160—8—240—ఇబి—8—280—10—300 స్కేలు మరియు కేంద్రప్రభుత్వ సిబ్బందికి అనుసరించే అలవెన్సులతో టెలిఫోన్ ఇన్‌స్పెక్టర్లుగ నియమింపబడుటకు దరఖాస్తులు కోరబడుచున్నవి.

ఖాళీల సంఖ్య:— మొత్తము ఖాళీల సంఖ్య 8. అందులో ఒకటి షెడ్యూలు తెగలకు, రెండు షెడ్యూలు కులముల అభ్యర్థులకు రిజర్వు చేయబడినది.

వయోపరిమితి:—1—7—1968నాటికి వయసు 18—24 సం.ల మధ్య యుండవలెను. షెడ్యూలు కులములు, తెగల అభ్యర్థులకు గరిష్ఠ వయోపరిమితి 29 సంవత్సరములవరకు సడలింపబడి గలదు.

అర్హతలు : సైన్సుతో ఇంటర్మీడియేట్ పరీక్షనుగాని లేక ఫిజిక్సు, లెక్కలతో సమాన పరీక్షనుగాని అభ్యర్థులు ఉత్తీర్ణులై యుండవలెను. లేక ఫిజిక్సు, లెక్కలు సబ్జక్టుగా మూడు సంవత్సరముల డిగ్రీకోర్సు మొదటి ఏడాది విజయవంతముగా పూర్తిచేసియుండవలెను. లేక కేంద్రప్రభుత్వమునకు గుర్తింపబడిన ఇన్జనీరింగ్ డిప్లొమాలో ఒకదానిని కలిగియుండవలెను. లేక ఫిజిక్సు, లెక్కలు సబ్జక్టులుగా ఏ—కాంపిటిటివ్‌గ కోర్సు సరియైన వంతుగా పూర్తిచేసియుండవలెను.

ఎన్నిక:—అర్హతగల అభ్యర్థులను షెడ్యూలు కులములు/తెగల కేటాయింపులు పోను, యోగ్యతమనరించి, ఇంటర్మీడియేట్ సైన్స్ లేక సమాన పరీక్షలో పొందిన మార్కులు మరియు పొందు అర్హతలకు, క్రీడలో ప్రాధిన్యతనుకన్పు బోనస్ మార్కుల మొత్తం ప్రాతిపదికపై ఎన్నిక చేయుదురు.

శిక్షణ:—ఎన్నికైన అభ్యర్థులకు 9 నెలల శిక్షణ యివ్వబడును. శిక్షణకాలములో నెలకు రు. 80/— వంతున అలవెన్సు యివ్వబడును.

అభ్యర్థులు ఏ పోస్టాఫీసులోకాని 5/— రూ.లు చెల్లించి పొందిన క్యాష్‌సర్టిఫికేటు జిల్లా మేనేజరు, టెలిఫోన్స్, హైదరాబాద్—33 వారికి దాఖలుపర్చి నిర్ణీత దరఖాస్తు ఫారములు పొంది, వాటిపైన దరఖాస్తు పంపవలయును.

షెడ్యూలు కులములు/తెగల అభ్యర్థులు దరఖాస్తు రుసుముక్రింద రు. 1—25 లు చెల్లించవచ్చును. ఈ రుసుమును మనిఆర్డరు ద్వారాను, పోస్టలుఆర్డరు ద్వారా లేక చెక్కుల ద్వారా పంపిన అంగీకరించరు. పూర్తిచేసిన దరఖాస్తులు అవసరమైన డాక్యుమెంట్లతో సహా సరాసరిగా లేక సమానమందిలి ఎంప్లాయ్‌మెంట్ ఎక్స్‌ఛేంజీలద్వారా లేక ఇదివరకే కేంద్ర ప్రభుత్వ సర్వీసులో పున్నట్లయితే తమ కార్యాలయ అధికారిద్వారా జిల్లా మేనేజరు వారి కార్యాలయము, టెలిఫోన్స్, హైదరాబాద్—33 వారికి 1968 ఏప్రిల్ 20వ తేదీకి మించకుండా పంపవలెను. సక్రమముగా లేని మరియు గడువుమించి దాఖలైన దరఖాస్తులు నిరాకరించెదరు.

davp—645(2 78)/67

తెలుగు మహాసభలు

ఈనెల 29 నుంచి గుంటూరులో

గుంటూరు, మార్చి 25 : "తెలుగుభాష మనోత్సాహ్యాన్ని ఒకసారి స్మరించుకొనడంకోసం, ప్రజలందరికి చాటిచెప్పటంకోసం ఆంధ్ర దేశానికి సుదీర్ఘమైన గుంటూరులో ఈనెల మార్చి 29న (ఉగాదినాడు) ప్రారంభించి తెలుగు మహాసభలు జరపాలని నిశ్చయించాము" అని ఈ మహాసభ సంఘటనా కార్యదర్శి శ్రీ ప్రసాదరావు కులపతి (హిందూకళాశాల, గుంటూరు) ఒక విజ్ఞప్తి ప్రకటన చేశారు. ఈ మహాసభ గౌరవాధ్యక్షులు జిల్లాపరిషత్తు చైర్మన్ శ్రీ మేదూరి నాగేశ్వరరావుగారు. దర్శకసంఘ సభ్యులు శ్రీయుతులు డాక్టర్ యస్వీ జోగారావు, మందలపర్తి ఉపేంద్ర శర్మ, జమ్మలమడక మాధవరామశర్మ, జంధ్యాల పాపయ్యశాస్త్రి, కొండవీటికవి, డాక్టర్ శ్రీ అమరేంద్ర, 14 మంది జిల్లానాయకుల ప్రముఖులతో కార్యవర్గం కూడా ఏర్పాటు అయింది.

విజయనగరం టెన్నిస్

భూపతిపై బలరామ్ గెలుపు

విజయనగరం, మార్చి 18: నేడిక్కడ విజయనగరం సిటీక్లబ్ పోటీ టెన్నిస్ చాంపియన్‌షిప్స్ సింగిల్సు పైనలులో న్యూఢిల్లీ ఆటగాడు బలరామ్‌సింగ్, మద్రాస్ ఆటగాడు సి. జి. కె. భూపతి 6—0, 2—6, 8—6 గేములతో పోడించారు.

డబుల్స్ పైనలులో బలరామ్‌సింగ్, భూపతిగారలు, నరేంద్రసింగ్ (కలకత్తా), శ్రీనివాసరావుగార్లను (హైదరాబాద్) 1—6, 6—0, 6—2 గేములతో పోడించారు.

జూనియర్స్ సింగిల్స్ పైనలులో ఎస్. భానుమూర్తి (హైదరాబాద్) తన అన్నగారైన గోపాలకృష్ణమూర్తిపై 7—5, 6—2 గేములతో గెలుపొందారు.

విశాఖ అడిషనల్ డిస్ట్రిక్ట్ జడ్జి సతీమణి శ్రీమతి భారదాపాహెబ్ విజేతలకు బహుమతులు అందజేశారు.

కత్తిరపల్లిలో ఆటలపోటీలు

కత్తిరపల్లి, మార్చి 18: కత్తిరపల్లి క్రీడా సంఘం ఆధ్వర్యాన ఆటలపోటీలు యిటీవల జరుపబడెను. వాలీబాల్, బాడ్మింటన్, టెన్నికాయిట్, కబడ్డీ ఆటలలో సుమారు 45 టీములు పాల్గొన్నాయి. ఫలితాలు: వాలీబాల్ (1) కల్కరల్ అర్బన్ పల్లిపట్టు (2) వర్కోదయక్లబ్ (II) బాడ్మింటన్: పైయ్.యం.బి.ఏ. పుత్తూరు, (2) అర్కాటుకుప్పం. (III) టెన్నికాయిట్: యూత్సు ఆసోసియేషన్ "ఏ" (2) యూత్సుఆసోసియేషన్ 'బి' (10) కబడ్డీ శాస్త్రిటీస్ సానాకుప్పం. (2) రాజా టీస్ కార్వేటి నగరము.

బహుమతి ప్రదాన సభకు శ్రీ గోపాల్ రాజు (ప్రసిడెంటు, కార్వేటినగరం సంస్థానాధిపతి సమితి) అధ్యక్షత వహించారు. శ్రీ వాల్టెరు (హెడ్‌మాస్టర్ పోర్టు హైస్కూలు పాడబూరు మేనేజరు) బహుమతి ప్రదానము చేశారు.

స్థానికవ్యాయామోపాధ్యాయులు శ్రీ మాటా రాజు త్యాగరాజు, ఆటల పోటీలలో చేయూత సహకారము అందించిన రిఫరీలకు, పురజనులకు, క్రీడా సంఘము తరపున కృతజ్ఞతలు తెలిపారు.

పార్టీల మార్పిడి నిరోధానికి చర్యలు

న్యూఢిల్లీ, మార్చి 24 : పార్టీల మార్పిడిని అరికట్టడానికి తీసుకొనదగు చర్యలను గూర్చి ఆలోచించేందుకు దేశీయాంగమంత్రి శ్రీ వై.బి. చవాన్ 20 మంది సభ్యులతో ఒక సంఘాన్ని ఏర్పాటు చేశారు. ఈ సంఘములో వివిధ రాజకీయ పక్షాల నాయకులు, ఇతర ప్రముఖులు ఉన్నారు.

యలమంచిలి గ్రామ పంచాయితీ

(విశాఖపట్నం జిల్లా)

టెండరు నోటీసు

ROC. NO.119/68C Dt21-3-68

ఈ పంచాయితీకి 1968—69 సం.రములో దిగువ నుదహరించిన సామానులు సప్లయి చేయు సందర్భంలో తే28—3—68 గురువారం మధ్యాహ్నం 3 గంటలవరకు సీలువేయబడిన టెండర్లు కార్యనిర్వాహకాధికారి వారిచే అంగీకరింపబడును. ప్రతి ఒక్క బాపతుకు టెండరు నిర్ణీత నమూనాలో పంచాయితీ షరతులకులోబడి దాఖలు చేయాలి. టెండరులో దరరావత్తు చెల్లించిన రసీదు జతపర్చాలి. ఇతర వివరములు ఆఫీసు పని చేయు కాలంలో తెలిసికోవచ్చును. దాఖలు కాబడిన టెండర్లు అదేరోజున సాయంకాలము 4 గంటలకు తెరువబడును.

వివరములు

1. కన్సర్వెన్సీ పలువులేత సామాన్లు సప్లయి చేయుట.
ధరావత్తు : రు. 100—00.
2. వీధిలైట్లకు తెల్ల కిరసనాయిలు సప్లయి చేయుట.
ధరావత్తు : రు. 50—00.
3. స్టేషనరీ సామాగ్రి సప్లయి చిన్నదాఖలా.
ధరావత్తు : రు. 50—00.
4. పుడ్ శాంపిల్సుకు 8 అవున్సుల సీసాలు కార్కులతో సప్లయి చేయుట.
ధరావత్తు : రు. 50—00.
5. వీధిదీపాలకు సంబంధించిన సామాగ్రి సప్లయి చేయుట.
ధరావత్తు : రు. 50—00.
6. ప్రజాసంరక్షణకు కావలసిన మనిషుల్లు మరియు అవుషధములు సప్లయిచేయుట
ధరావత్తు : రు. 50—00.

(సం.) ఎస్. వి. రమణయ్య, యలమంచిలి 21-3-68 } కార్యనిర్వాహకాధికారి, యలమంచిలిగ్రామపంచాయితి



భారత్‌లో వ్యవసాయం, విద్యుచ్ఛక్తి, ఆరోగ్యం, విద్యాలవృద్ధి పరిశ్రమల వినియోగార్థం పి.ఎల్. 480 నిధుల నుంచి 250 కోట్ల రూపాయలను అమెరికా ప్రభుత్వం ఇచ్చింది. అమెరికా సహాయ సంస్థ నిర్వాహక డైరెక్టర్ శ్రీ విలియం కార్టర్ అయిదే ఈ చెక్కును కేంద్ర ఆర్థికశాఖ జాయింటు సెక్రటరీ శ్రీ ఎ. టి. బంబావాలేకు తనెల 21న సమర్పించారు.

కెన్యా అధ్యక్షుని ప్రవర్తన భారత జాతికి అవమానకరం

ప్రధానమంత్రి దూత భగత్‌కు ఇంటర్వ్యూ నిరాకరణపై లోక్‌సభలో ఆగ్రహావేశాలు

పాండిచ్చేరి మార్చి 25 : విదేశాంగ శాఖ సహాయమంత్రి శ్రీ బి. ఆర్. భగత్ క్రిందటి వారం ప్రధానమంత్రి ప్రత్యేక దూతగా నైరోబీ వెళ్ళినప్పుడు కెన్యా అధ్యక్షుడు జోమో కెన్యాటా ఆయనను (భగత్‌ను) కలుసుకోనివ్వకపోవడం 'భారత జాతిని' అవమానపరచినట్లయిందని ఇవాళ లోక్‌సభలో పలువురు సభ్యులు ఆగ్రహావేశాలను వ్యక్తం చేశారు.

దీనిని ఏ విధమైనదంగా తీసుకోరాదని శ్రీ బి. ఆర్. భగత్ అనగా, 'అలాచేయలేదు', 'అలా చేయలేదు' అని సభ్యులు కేకలు వేశారు. భారత్, కెన్యాలమధ్య సంబంధాలు బాగుండాలనే మా ఆకాంక్ష. అయినా ఈ సంఘటన మన జాతి ప్రతిష్ఠను, ఆత్మగౌరవాన్ని న్యూనపరచ లేదనుకోవడం పొరపాటు అని సభ్యుడి తరువాత సభ్యుడు అన్నారు.

ప్రధానమంత్రి తరఫున శ్రీ బి. ఆర్. భగత్ జోమోకెన్యాటాకు ప్రత్యేకంగా ఉత్తరం తీసుకువెళ్ళిన సంగతి తనకు తెలియదని విదేశాంగశాఖ ప్రతినిధి ఒకరు క్రితం శుక్రవారం నాడు అన్నమాటపై కూడా సభలో తీవ్ర విమర్శ వచ్చింది.

బరరాజుమధ్యోక్ (జ.సం) సహోకాంతమంది సభ్యులు, విదేశాంగమంత్రిత్వశాఖ విదేశీ వ్యవహారాలతో సంబంధం లేకుండా వ్యవహరిస్తున్నదా ? అని ప్రశ్నించారు.

బి. ఆర్. భగత్ కెన్యావెళ్ళి అక్కడ కెన్యా అసెంబ్లీ గెలుచుకుని కెన్యాప్రభుత్వంతో జరిపిన చర్చల సారాంశాన్ని రాజేంద్రనాథ్ బారువ (కాంగ్రెస్) తదితరులు సరుగు ప్రతిపాదించిన సావధాన తీర్మానం పురస్కరించుకుని భగత్ కెన్యాయాత్రపై ప్రశ్నలు వచ్చాయి.

భగత్ మాట్లాడుతూ, తాను కెన్యా వెళ్లక ముందే, తనరాక గురించి కొన్ని వదంతులు ప్రచారంలోకి వచ్చాయని, కెన్యాలో అన్ని 'కెన్యాయత్త'చేసే కార్యక్రమాన్ని తగ్గించాలని కెన్యాప్రభుత్వాన్ని కోరేందుకు తన నైరోబీ పర్యటన్నట్లు ఇది కెన్యా అంతరంగిక వ్యవహారాలలో జోక్యం కల్పించుకోవడమే అవుతుందని ఇలా వదంతులు వ్యాప్తిలోకి వచ్చాయనీ ఆయన వివరించారు.

ఇలాంటి వదంతులను బ్రిటిష్ ప్రభుత్వం ప్రచారంలోకి తెచ్చిందా అని శ్రీమతి తారకేశ్వరీసిన్హా అడిగిన ప్రశ్నకు భగత్ పైవిధంగా సమాధానం చెప్పారు.

ఏ దేశం ఇలాంటి ప్రచారం ప్రారంభించిందో, ఆ దేశం పేరుచెబుతారా అని పలువురు సభ్యులు అడిగారుకాని భగత్ మాటేగా సమాధానం చెప్పలేదు, అది ఏ దేశమో పేరు చెప్పవలసినవని తనదికాదని ఆయన అన్నారు.

రాజేంద్రకుమార్ బారువా విదేశాంగశాఖ ప్రతినిధి క్రితం శుక్రవారంనాడు చేసిన ప్రకటన సంగతి ప్రస్తావించి, కెన్యాటాతో భగత్ కలుసుకోలేకపోవడంలో బ్రిటిష్ ప్రభుత్వానికి సంబంధం ఏదీలేదని ఆయన ఎలా చెప్పగలిగారు అని ప్రశ్నించారు.

బ్రిటిష్ హైకమీషన్ ప్రతినిధి కలుసుకుని ఈ విషయంలో బ్రిటిష్ ప్రమేయం ఏదీలేదని చెప్పినట్లు మాత్రమే విదేశాంగశాఖ ప్రతినిధి అన్నారు. అంతకుమించి ఆయన ఏమీ చెప్పలేదు అని భగత్ సమాధానమిచ్చారు.

హరదయాల్ దేవగన్ (జ.సం) ప్రశ్నకు సమాధానమిస్తూ, ఈ విషయాన్ని జాతికి అవమానకరకరంగా తీసుకోరాదని భగత్ అనగానే సభలో కేకలు గోల చేశారు.

బలరాజుమదోక్ : ఇది భగత్‌కు అవమానకరం కాకపోవచ్చు, కాని భారత ప్రభుత్వానికి, భారతదేశానికి అవమానమే.

రాబరాట్ (ఎస్. ఎస్. పి): భగత్ ప్రధాన మంత్రి ప్రత్యేకదూతగా వెళ్లారు. అయినా అధ్యక్షులు కెన్యాతో ఇంటర్వ్యూలభించ లేదు.

గుణానందటాకూర్ (ఎస్. ఎస్. పి) : ఇది భారతదేశానికి అవమానకరం.

కెన్యాకు భారతదేశంతో ఏలాంటి శత్రుత్వం లేదని, కాగా భారతదేశాన్ని అవమానపరచాలనే ప్రయత్నం ఏమీ జరగలేదని భగత్ గట్టిగా చెప్పాడు.

మాటలలో ఆప్రవేశాలు లేకుండా చూడాలని, ఆవేశంతో ఏం మాట్లాడినా ఇంకా అక్కడపున్న ఆసియన్ సంతతివారికి వారి కలగడం భారత్ కెన్యాల మధ్య సంబంధాల దెబ్బపడుతుందని భగ విజ్ఞప్తిచేశారు.

శ్రీ ఎస్. జి. రంగా ఒక అభ్యంతరం లేవదీస్తూ, "ఉభయ దేశాలమధ్య సంబంధాలు దెబ్బతినాయని మనం పొరపడం లేదు, కాని కెన్యా అధ్యక్షుడు ప్రధానమంత్రి దూతగా వచ్చిన వ్యక్తిని కలుసుకో నిరాకరించడం, ఈ సభను జాతిప్రతిష్ఠకు ఆత్మగౌరవానికి తగినట్లుగా ఉన్నదని మంత్రి అంటేమాత్రం ఒప్పుకోనేది లేదు" అని స్పష్టం చేశారు.

వర్ధమానదేశాలకు సాంకేతిక విజ్ఞానం బదలాయింపుసమస్య

వాణిజ్య సభచే చర్య నిరోధానికి సంపన్న దేశాలు చేసిన కృషి విఫలం

న్యూఢిల్లీ, మార్చి 25 : సాంకేతిక విజ్ఞానం బదలాయింపుపై తీర్మానాన్ని ఐక్యరాజ్య సమితి వాణిజ్య అభివృద్ధి ద్వితీయ మహాసభ కేవలం గమనంలోకి తీసుకోవడం మాత్రమే చేసేట్లు పాశ్చాత్య సంపన్న దేశాలు చేస్తున్న కృషిని భగ్నం చేసేందుకు, వర్ధమానదేశాలు పట్టుదలపై మహాసభ నేడు చర్చ ముగింపు తీర్మానాన్ని ఆమోదించింది.

వర్ధమాన దేశాలకు పేటెంటులతోనూ, సాంకేతిక విజ్ఞానాన్ని బదలాయించేందుకు ఆంతర్ ప్రభుత్వ సంస్థ నొకదానిని ఏర్పాటు చేయాలని వర్ధమానదేశాలు ప్రతిపాదించిన తీర్మానం మహాసభను కోరింది. ఈ దేశాలలో భారత్ కూడా ఉన్నది.

కొత్త సంస్థను ఏర్పాటు చేయాలన్న ప్రతిపాదనను అమెరికా, కెనడా, బ్రిటన్, ఫ్రాన్స్, స్వీడన్, ఇటలీ పెక్కు ఇతర పాశ్చాత్య సంపన్నదేశాలు గట్టిగా వ్యతిరేకించాయి.

ఈ దశలో అమెరికా ప్రతినిధి లాంచన పూర్వకంగా మాట్లాడుతూ, సాంకేతిక విజ్ఞానం గురించిన మహాసభ పరిశీలక బృందం నివేదికపై ప్రతిపాదించబడిన తీర్మానాన్ని మహాసభ కేవలము గుర్తించడం మాత్రమే చేయాలని ఖచ్చితమైన చర్య ఏదీ తీసుకోవరాదని ప్రతిపాదించారు.

తీర్మానం ఆమోదించబడే అవకాశాలు లేనట్లు గుర్తించిన సోవియెట్ యూనియన్

(మిగతా 5 వ పేజీలో

రాజమండ్రి రోటరీ క్లబ్బు

రాజమండ్రి, మార్చి 24: 1968—69 సం. నకు రోటరీ క్లబ్బు రాజమండ్రిశాఖవారు ఈ దిగువ కార్యనిర్వాహకవర్గాన్ని ఎన్నుకున్నారు. శ్రీ కె.ఆర్. భండారి (అధ్యక్షులు), శ్రీ బి.సి. బోరా (ఉపాధ్యక్షులు), శ్రీ చంద్రగంటి ధర్మరాజు (కార్యదర్శి), డాక్టర్ మహమ్మద్ ఇమాదుద్దీన్ (సహ కార్యదర్శి), డాక్టర్ భావరాజు రామచంద్రరావు (కోశాధికారి), సర్వశ్రీ పోలాప్రగడ సూర్యనారాయణ, వి.పి. జానా, నాగవరపు శేషగిరిరావు, ఎల్.వి.వి. సత్యనారాయణ (పబ్లిసిటీ) (మధు.)

జోర్డాన్ జలభాగాలపై ఇజ్రేల్ దాడి: మండలి ఖండన

రాజీతీర్మానం ఏకగ్రీవంగా ఆమోదం

జోర్డాన్‌పై ఇజ్రేల్ గత గురువారంనాడు జరిపిన సైనిక దాడిని ఐక్యరాజ్య సమితి భద్రతా మండలి గత రాత్రి ఏకగ్రీవంగా ఖండించింది.

న్యూయార్క్, మార్చి 25 : యుద్ధ విరమణను ఉల్లంఘించి దురుద్దేశపూరితమైన సంఘటనలను (అవి ఏ వైపునుంచి జరిగినప్పటికీ) మండలి గర్హించింది.

భద్రతామండలి గత రాత్రి ఈ మేరకు ఒక రాజీతీర్మానాన్ని ఆమోదించింది. ఇజ్రేల్ చర్యలను అభిశంసించడంతోపాటు ఆరబులు గెరిల్లా దాడులను నిరసించాలన్న అమెరికా ప్రతిపాదననుకూడా యిందులో పొందుపరచడం జరిగింది.

ఆరబుల గెరిల్లాదాడుల మూలంగానే తాము జోర్డాన్‌పై దాడి చేయవలసి వచ్చిందని ఇజ్రేలీలు చెబుతున్నారు.

రాజీతీర్మానాన్ని మండలి అధ్యక్షుడు వోస్మాన్ సాన్‌కిమోవ్ (సెనెగల్) సభ్యులకు చదివి విన్పించారు. ఆ తీర్మానంలోని ముఖ్యభాగంలో ఈ విధంగా పేర్కొనబడింది. "యుద్ధ విరమణను ఉల్లంఘిస్తూ జరిగే అన్ని దవర్జన్యపూరితమైన సంఘటనలను ప్రమంచసంస్థ గరిస్తోంది. సైనిక ప్రతీకారచర్యలు, యుద్ధ విరమణను ఉల్లంఘిస్తూ తీసుకునే యితర చర్యలు సహింపబడవు. అలాంటి చర్యలు జరగకుండా చూడడానికి పీటుగా సమితి నియమావళిలో పేర్కొన్న సమర్థవంతమైన చర్యలను భద్రతామండల తీసుకోవలసివస్తుంది"

భారత రాయబారి శ్రీ జి. పార్థసారథి ఆరబ్, పాశ్చాత్యదేశాల ప్రతినిధులతో విస్తృతమైన రహస్య సమావేశాలు జరిపినప్పుడు, తీర్మానాన్ని రూపొందించడానికి తన సహాయాన్ని అందజేశారని అధికార వర్గాలవారు తెలియజేశారు.

వోటింగు జరిగిన అనంతరం అమెరికా ప్రతినిధి శ్రీ ఆర్ గోల్డ్‌బర్గ్ మాట్లాడుతూ, ఇజ్రేల్ సైనికచర్య, అంతకుముందు జరిగిన సంఘటనలకు ప్రతీకారమని అన్నారు.

ఏదైనా గణాపాటం అంటూ నేర్పుకొనవలసివుంటే దవర్జన్యం, దవర్జన్యాన్ని రెచ్చగొడుతుందనే విషయాన్ని గుర్తించాలని ఆయన చెప్పారు. అందుచేతనే రెండురకాల దవర్జన్యాన్ని—గెరిల్లా చర్యలను తప్పనివరిగా పరిగణలోకి తీసుకోవలసి వస్తుందని అన్నారు.

సమితి దూత గున్నార్ జారింగ్ శాంతి పర్యవసానం గురించి చర్చించినంతో మాట్లాడుతూ ఒకపాలు అప్పటికే ఆయుధాలు అప్పకుండా ప్రోత్సహించవలసి వస్తుందని శ్రీ గోల్డ్‌బర్గ్ చెప్పారు.

పశ్చిమాసియా పరిస్థితిని శాంతి

(మిగతా 5 వ పేజీలో)

అంధ్రకేసరి విగ్రహం

(1 వ పేజీ తరువాయి)

నాయకులు ఏకం కావటం సంతోషకారణమని చెప్పారు.

రెండు రాజకీయ సన్నివేశాలు

జ్యోతిశ్శాస్త్ర ప్రకారం ఆకాశంలోని నక్షత్రాలు అప్పుడప్పుడు విడిపోతూకలుస్తూ ఉంటాయని, అలాగే యివ్వాళ రెండు రాజకీయ నక్షత్రాలు తిరిగి కలిశాయనీ, దీనితో ఆంధ్రప్రదేశ్ చరిత్రలో నూతనోద్యమం ప్రారంభమైనట్లు అనిపిస్తున్నామని ఆయన హర్షధ్వానాల మధ్య అన్నారు.

శ్రీ సంజీవరెడ్డి సభాపతి అయినా, పలుకుబడి గలిగిన వారు గనుక ఆంధ్రలో జరిగే పనులకు వారి సహాయ సంపదలను అంద జేయగలరనీ, రాష్ట్ర నాయకులు రాష్ట్ర శ్రేయస్సు కొరకు పని చేయగలరని ఆశిస్తున్నామనీ

వ్యవసాయంపై పన్నులు పనికిరావు

సాంద్రవ్యవసాయకార్య క్రమంపై గోష్ఠిని ప్రారంభిస్తూ మంత్రి తిమ్మారెడ్డి సూచన

హైదరాబాదు, మార్చి 24:

వ్యవసాయ యంత్రాంగంపై గల అన్నిరకాల పన్నులను తొలగించాలని వ్యవసాయమంత్రి శ్రీ పి. తిమ్మారెడ్డి నేడు ఇక్కడ సూచించారు.

వ్యవసాయానికి సంబంధించి ప్రభుత్వం తీసుకునే ప్రతిచర్య, ఉత్పత్తిని అభివృద్ధి పరచేదిగా వుండాలేగాని, దెబ్బతీసేదికాకూడదని కూడా శ్రీ తిమ్మారెడ్డి సాంద్ర వ్యవసాయ జిల్లా కార్యక్రమంపై మూడు రోజులపాటు కొనసాగుతున్న గోష్ఠిని ప్రారంభిస్తూ తెలియజేశారు.

రైతులకు గిట్టుబాటు రేట్లకు విద్యుత్ సరఫరా సౌకర్యాలు కలుగ జేసునందుకు విద్యుచ్ఛక్తి శాఖను ఆయన విమర్శించారు.

రైతులు కనీస ధర లభించగలదన్న హామీ యిస్తే, ఆహారోత్పత్తి అధికం కావడానికి దోహదం చేసినట్లవుతుందని శ్రీ తిమ్మారెడ్డి చెప్పారు.

దేశంలో నీటి వినియోగంపై ప్రత్యేకంగా పరిశీలించాలనీ, పబ్లిక్ వర్క్స్ శాఖ నీటికి, భూమి విస్తీర్ణానికి మధ్య కొన్ని దశాబ్దాల క్రితం నిర్ణయించిన నిష్పత్తి మూలంగా తరచు నీరు వృథా అవుతున్నదని శ్రీ తిమ్మారెడ్డి అన్నారు. ఒక వంక నీరు విపరీతంగా వృథాకాగా, వేరొక వంక అతి తీవ్రమైన ఎద్దడి కలదనీ, తగు పరిశీలన జరుగక పోవడమే ఇందుకు కారణమనీ ఆయన అన్నారు.

ఈ గోష్ఠిలో సాంద్ర వ్యవసాయోత్పత్తి కార్యక్రమాన్ని గూర్చి, ప్రత్యేకించి, పశ్చిమ గోదావరిజిల్లాలో సాధించిన ఫలితాలను దృష్టిలో ఉంచుకుని చర్చిస్తారు. పశ్చిమ గోదావరి జిల్లాలో ఈ కార్యక్రమాన్ని 1959లో ప్రారంభించారు.

కేంద్ర ప్రభుత్వ కార్యదర్శి శ్రీ బి. శివరామన్, పార్థమ్ ఫౌండేషన్ ప్రతినిధి డా.డి. ఎన్. సింగర్ ప్రభృతులు ఈ గోష్ఠిలో పాల్గొంటున్నారు.

కలకత్తా, మార్చి 24: కొత్తగా ఏర్పడిన భారతీయలోక్‌దల్‌కు పశ్చిమ బెంగాల్ మాజీ ముఖ్యమంత్రి డా. పి.సి. ఘోష్ అధ్యక్షుడుగా నేడు ఇక్కడ ఎన్ని కయ్యారు.

భూటాన్‌రాజుతో మొరార్జీ చర్చలు

థింపూ, మార్చి 24: ప్రస్తుతం భూటాన్‌లో పర్యటిస్తున్న భారత ఉప ప్రధానమంత్రి శ్రీ మొరార్జీదేశాయ్ నేడు పారో నుంచి ఇక్కడకు వచ్చారు.

శ్రీ దేశాయ్ భూటాన్ రాజధాని నగరానికి వస్తూ, దారిలో సరిహద్దు రోడ్ల నిర్మాణసంస్థ సిబ్బంది సమావేశంలో ప్రసంగించారు.

సరిహద్దు రోడ్ల నిర్మాణ సంస్థ జరుపుతున్న కృషిని శ్రీ దేశాయ్ ప్రశంసిస్తూ, భారత్—భూటాన్ సంబంధాలను పటిష్టం చేయడానికి, ఈ సంస్థ సిబ్బంది తోడ్పడుతున్నదన్నారు.

శ్రీ దేశాయ్ ఇక్కడకు వచ్చిన కొద్ది సేపట్లోనే భూటాన్ రాజు జిగ్మీదోర్జీని కలుసుకున్నారు.

భూటాన్, సిక్కింలలోని భారత రాజకీయ అధికారి శ్రీ ఎస్. బి. మీనన్ తమ గౌరవార్థం ఏర్పాటు చేసిన ఒక విందులో శ్రీ మొరార్జీ, భూటాన్ రాజుకు ఒక దంతపు పెట్టె బహూకరించారు.

విందుకు రాజుగారితో పాటు పలువురు భూటాన్ అధికారులు, ప్రముఖులు కూడా హాజరయ్యారు.

రాత్రి శ్రీ దేశాయ్, ఉదయశంకర్ బృందంలోని శ్రీమతి అమలా శంకర్ నృత్య ప్రదర్శనను తిలకిస్తారు.

శ్రీ మొరార్జీ సిక్కింలో రెండు రోజుల పర్యటనకై మార్చి 26న గాంగ్‌టక్ వెడతారు.

సినిమాలలో అశ్లీలతను ప్రభుత్వమే నిరోధించాలి

విజయవాడ సన్మాన సభలో పద్మశ్రీ ఎన్ టి. రామారావు సూచన

విజయవాడ, మార్చి 24: చలన చిత్రాలలో అశ్లీలత లేకుండా చేయాలంటే ఒక్క తెలుగు చిత్రాల విషయంలోనే శ్రద్ధ తీసుకొంటే చాలదని, ఇంగ్లీషు, హిందీ చిత్రాలలో కూడా అసభ్య సన్నివేశాలు లేకుండా చేయాలని, నటరత్న, పద్మశ్రీ ఎన్. టి. రామారావు నేటి పాయంకాలం ఇక్కడ చెప్పారు.

శ్రీ రామారావు ఆంధ్ర ఫిలిం వాణిజ్య మండలిలో ఏర్పాటయిన సభలో మాట్లాడుతూ మనం ఒక్కరమే మడి కట్టుకొని కూర్చుంటే లాభంలేదని, పెద్దలుఅయినవారు యితర చిత్రాల ప్రభావం మన మీద పడకుండా చూడాలని ప్రభుత్వం, సెన్సారు బోర్డువారు కూడా తగినంత శ్రద్ధ తీసుకోవాలని, ఈ సందర్భంలో తాము కూడా శాయశక్తులా సహాయ పడగలమని అన్నారు.

శ్రీ రామారావుకు భారత ప్రభుత్వం వారు "పద్మశ్రీ"బిరుదాన్ని యిచ్చిన పంచ్చాన్ని పురస్కరించుకొని ఆంధ్ర చలన చిత్ర వాణిజ్య మండలి వారు శ్రీ రామారావుకు నేడు ఘన సన్మానం చేశారు.

సన్మాన సభకు వాణిజ్య మండలి అధ్యక్షుడు శ్రీ జి. కామరాజు అధ్యక్షత వహించారు. కార్యదర్శి శ్రీ ఎం. ఎస్. రాజు ముఖ్య అతిథికి స్వాగతంచెప్పి శుభాకాంక్ష సందేశాలను చదివారు. శ్రీ రామారావుకు సన్మాన పత్రం సమర్పించారు.

సభాధ్యక్షుడు శ్రీ కామరాజు ప్రసంగిస్తూ నాటకాలలో నటించడమే హాయిమనే భావాన్ని ప్రజల మనస్సులలో నుంచి తొలగించి, కళకు ఈ నాడు యింత ఉన్నత స్థితిని తీసుకొని రావడానికి కారణం శ్రీ రామారావే నన్నారు. "మనదేశం" నుంచి "తల్లిదండ్రి" వరకు శ్రీ రామారావు చూపిన నటనా చాతుర్యానికి "పద్మశ్రీ" సత్కారం చాలా తక్కువని తాను అభిప్రాయ పడు తున్నట్లు అన్నారు.

శ్రీ నీలంరాజు వెంకటశేషయ్య ప్రసంగిస్తూ చిత్రాలలో అసభ్యతను నివారించడానికి శ్రీ రామారావు కృషి చేయాలని సూచించారు. శ్రీ రామారావు ప్రజాసురంజకమైన స్థానాన్ని సంపాదించారన్నారు.

శ్రీ కాట్రగడ్డ రాజగోపాలరావు మాట్లాడుతూ పౌరాణిక చిత్రాలలో శ్రీ రామారావుకి ఎవరూ సాటిలేరని, ఆయనకు పద్మశ్రీని యివ్వడంవల్ల పద్మశ్రీకే గౌరవం అధికమైందని అన్నారు.

శ్రీ కొనంటి గోపాలకృష్ణయ్య అభినందన పద్యాలను పఠించారు. శ్రీ తుర్కపాటి కుటుంబరావు శ్రీ రామారావు మంచి నైపుణ్యాన్ని ప్రశంసించారు. శ్రీ ప్రయాగ నరసింహశాస్త్రి కూడా ప్రసంగించారు.

పలు సంస్థలవారు శ్రీ రామారావును పూలమాలాలంకృతుని చేశారు.

శ్రీ రామారావు తనకు జరిగిన సన్మానానికి కృతజ్ఞత తెలియ జేస్తూ యిలా అన్నారు: "హిందీ భారతం చిత్రంలో కృష్ణ పాత్రను ధరించమని నన్ను అడిగారు. నేను ఒప్పుకోలేదు. ఎందుచేత నంటే భగవంతుని పాత్ర ధరించాలంటే ఏకాగ్రత చాలా అవసరం. తదేకదీక్షతో పని చేయాలి. అందుకు అందరి సహకారం కావాలి. మద్రాసులో నాకు అలాంటి సహకారం లభిస్తోంది. అలాంటి వాతావరణం వుంది. కాని బొంబాయిలో అలాంటి వాతావరణం, సహకారం లభ్యం కావని నాకు తెలిసింది. అందుచేత నేను చేయలేనని చెప్పాను.

"భగవంతుని పాత్రలు పోషించాలంటే చాలా పవిత్రమైన, నిర్మలమైన భావం కావాలన్నప్పుడు మయోధనుడు పాత్ర ఎందుకు వేశారని అడగవచ్చు. రారాజు అనాటికి ఈ నాటికి ఒక్క మయోధనుడే. భగవంతుడు పది అవతారములు ఎత్తాడు కాని రారాజు ఒక్కడే. అతడు ఎలా ఉంటాడో ఎవరు చూశారు? అయినా మీ అందరి ప్రోత్సాహ బలంతో రారాజు గుణ గణాలను అర్థంచేసుకొని ఆ పాత్రకు రూపకల్పన చేశాను. అలాగే రావణుని పాత్ర. శివారాధకులందరికి రావణుడు ఆరాధ్యవ్యక్తి. అలాంటి వ్యక్తి పాత్ర ధరించాలన్న ఆసక్తి కలిగింది. ఇలా భిన్న పాత్రలను పటించ జూపడం సాహసమే. ఈ ప్రయత్నంలో నేను పూర్తిగా సఫలీకృతమైనానని చెప్పలేను. కళకు అంతులేదు. దాని గమ్యాన్ని చేరినటువంటి కళారాధకు డెవడూలేడు—ఒక్క పరమ శివుడు తప్ప. నేను ఏదో ఆ అలల్లో పడి కొట్టుకొని పోతున్నాము.

"ఈ "పద్మశ్రీ" మీద నాకు ఆశలేదు. కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు యివ్వడంవల్ల భక్తి, ప్రపత్తులతో స్వీకరించాను. పద్మశ్రీ పచ్చినంత మాత్రాన నేను ఏమీ పెరగలేదు.

"అశ్లీలత అంటారా ఏవో పొరబాట్లు జరుగవచ్చు. నిర్మాతలు ఏవో ఇబ్బందులు పడి చిత్రాలు నిర్మిస్తున్నారు. ఇది వ్యాపారం. పోటీ బహుళం. మన సంస్కృతిని, కాపాడుకోవాలంటే క్రమ బద్ధంగా మనలను మనం సంస్కరించుకోవాలి."

శ్రీ ఎం. ఎస్. రాజు వందన సమర్పణతో సభ ముగిసింది. శ్రీ రామారావును గౌరవానికి పిలిచి వాణిజ్య మండలి భవనం ముందు పోడు రూపాలపై పూలతో మండ ప్రదేశం గుమి కూడారు.

లయన్స్‌క్లబ్ సంఘసేవ

పద్మశ్రీ ఎన్. టి. రామారావు ప్రశంస

విజయవాడ, మార్చి 24: మానవ సేవే మాధవసేవ అని, కళ కూడా యిందుకే ఉద్దేశించబడాలని, నటరత్న, పద్మశ్రీ ఎన్. టి. రామారావు నేటి రాత్రి ఇక్కడ లయన్స్‌క్లబ్ 9 వ చార్టర్ వార్షికోత్సవాలలో ప్రసంగిస్తూ అన్నారు.

లయన్స్‌క్లబ్ చేస్తున్న సంఘసేవ కొనియాడదగినదని ఆయన చెప్పారు.

సభకు క్లబ్‌అధ్యక్షుడు శ్రీ జె. ఎస్. మణి అధ్యక్షత వహించారు. శ్రీ కె. సి. గంగ్వాల్ ప్రధాన అతిథి అయిన శ్రీ ఎన్. టి. రామారావును పరిచయం చేశారు. శ్రీ బి. ఎల్. పంచాల్ శుభాకాంక్ష సందేశాలను చదివారు. క్లబ్ సావనీర్‌ను శ్రీ పి. భోజారావు ఆవిష్కరించారు. శ్రీ జె.ఎస్. మణి నటరత్నరామారావుకు సన్మానపత్రం సమర్పించారు.

లయన్స్ డిప్యూటీ గవర్నర్ డాక్టర్ డి. సుబ్బారావు విజయవాడ లయన్స్‌క్లబ్‌కు ప్రారంభోత్సవం చేశారు. ఈ క్లబ్‌కు శ్రీమతి శారదాభోజారావు అధ్యక్షురాలుగా వున్నారు.

శ్రీ పి. ఎస్. ప్రసాద్ వందన సమర్పణ కావించారు.

ఇజ్రేల్ జోర్డాన్ దళాలమధ్య పోరు

టెల్‌అవీవ్, మార్చి 24. జోర్డాన్ సరిహద్దుల్లో నేడు తిరిగి ఇజ్రేల్, జోర్డాన్ దళాలు పోరు సలిపాయి.

జోర్డాన్ దళాలపై ఇజ్రేలీలు నాలుగు వారం దాడి జరిపిన అనంతరం రెండో పోరు జరుగుతూ యిది నాలుగవసారి అని యు. ఎన్. ఐ. వార్తా సంస్థ పేర్కొంటున్నది.

మరొకవారి భారీయుద్ధం ఇజ్రేల్ అంతర్యుద్ధం జరిగే అవకాశం పరిశీలించటంలో పశ్చిమ ఆసియాలో పరిస్థితి ఉద్రిక్తంగా వున్నదని పి. టి. ఐ. విలేకరి రాబర్ట్‌తెలియజేస్తున్నారు.

అరబ్ సైన్యాలను పటిష్టం చేసుకొనకుండా నాశనం చేయటానికే గత గురువారం జోర్డాన్ దళాలపై ఇజ్రేల్ దాడి చేసిందని అరబ్‌లు పేర్కొంటున్నారు.

గత గురువారం అవసరమైతే యుద్ధానికి రెడ్ అరబ్ రిపబ్లిక్, సిరియా దళాలపై దాడి చేయ నికి ఇజ్రేల్ తన అత్యుత్తమ సైనికుల విభాగాలను సమాయత్తం చేసినట్లు విశ్వసనీయమైన పాశ్చాత్య దేశాల వర్గాలవారు పేర్కొంటున్నారు.

—:o:—

ఆంధ్రప్రదేశ్ రాఫిల్

హైదరాబాదు, మార్చి 24: ఆంధ్రప్రదేశ్ శ్రేయోనిధివారు ఏర్పాటు చేసిన రాఫిల్ డ్రా నేడు నిజాం కళాశాల పెవిలియన్‌లో జరిగింది. ప్రధాన అతిథిగా ముఖ్యమంత్రి శ్రీ కాసు బ్రహ్మానందరెడ్డి పాల్గొన్నారు.

శ్రేయోనిధి అధ్యక్షుడు శ్రీ పి. వి. నరసింహారావు ప్రసంగిస్తూ యీ సంవత్సరం రాఫిల్ నిధికి 10 లక్షల 70 వేల రూపాయలు వసూలు అయినట్లు పేర్కొన్నారు ఇంత ఎక్కువ మొత్తం ఏ సంవత్సరంవసూలు కాలేదని ఆయన అన్నారు. ఈ మొత్తాన్ని సత్కార్యాలకై వినియోగిస్తారనీ, రాఫిల్‌ను ఒక సంస్థగా నిర్వహించాలని ఆయన పేర్కొన్నారు.

రాఫిల్ డ్రాను ముఖ్యమంత్రి తీశారు. 25 వేల రూపాయల మొదటి బహుమతి సికింద్రాబాద్‌కు చెందిన జె. నారాయణరావుకు వచ్చింది.

రాష్ట్రంలో రాఫిల్ ద్వారా విశేషంగా ధనం ఆర్జిస్తున్న రాష్ట్రేతరులు నడిపే రాఫిల్‌లను నిషేధించే అంశం ప్రభుత్వం పరిగణిస్తున్నట్లు ముఖ్యమంత్రి అన్నారు.

మాంఘీర్ పడగళ్ళవాన

మృతులసంఖ్య 21 కి పెరుగుదల

మాంఘీర్, మార్చి 24: నలభయ్ మాంఘీర్ జిల్లాలో పడగళ్ళ వానలకు మరణించిన వారి సంఖ్య 21 కి పెరిగినట్లు యిచ్చటకు చేరిన వార్తలవలన తెలుస్తున్నది.

మరణించిన వారిలో 21 మంది మరణించినట్లు, 150 మంది గాయపడినట్లు లోగడ వార్తలవలన తెలిసింది. గాయపడిన వారిసంఖ్య కొన్ని వందలు వుంటుందనియిప్పుడు భావిస్తున్నారు.

అనేక పశువులు కూడ చనిపోయినట్లు గ్రామాలనుండి వచ్చిన వార్తలు తెలుపుతున్నాయి.

రేడియో కేంద్రం ఆక్రమణకు వియత్నాంగ్ విఫలయత్నం

యు. పి. అసెంబ్లీ కాంగ్రెసు

25 మంది ఎస్. వి. డి. సభ్యుల పద్దతు

సైగాన్, మార్చి 24: సైగాన్‌కు 240 కిలోమీటర్ల దూరంలో గల ప్లేకూ నగరంలోని రేడియో కేంద్రాన్ని ఆక్రమించుకొనటానికై వియత్నాంగ్ గెరిల్లాలు నేటి ఉదయం ప్రయత్నించగా ప్రభుత్వదళాలు వారిని తరిమివేశాయి.

ప్లేకూ నగరం పై గెరిల్లాలు అసంఖ్యాకముగా 82 ఎం. ఎం. మోర్టార్‌లతో కాల్పులు జరిపినవని అయితే రేడియో కేంద్రాన్ని నష్టపర్చలేక పోయ్యాయనీ ప్రభుత్వ ప్రతినిధి పేర్కొన్నారు.

రేడియో కేంద్రాన్ని ఆక్రమించుకొని ప్రయత్నంలో ముగ్గురు వియత్నాంగ్‌లు మరణించినట్లు ఆయన చెప్పారు.

హనోయ్‌పై బాంబులు

హనోయ్, మార్చి 24: వరుసగా రెండవ రోజున నిన్న కూడ ఉత్తరవియత్నాం సైనికులు కేపన్ సైనిక శిబిరంపై 62వ రవుండ్లు, శతఘ్ని గుండ్లు కురిపించారని అమెరికా సైనిక ప్రతినిధి నేడిచ్చిన పేర్కొన్నారు. ఈ దాడిలో ప్రభుత్వ దళాలకు స్వల్పంగా నష్టం సంభవించిందని, ప్రభుత్వ దళాలు తిరిగి ఆ చుట్టుపట్ల ప్రాంతాలలో గల ఉత్తర వియత్నాం సైనిక స్థావరాలపై దాడులు చేశాయనీ ఆయన పేర్కొన్నారు

ఆరువారాలలో లక్షన్నర శత్రుసైనికుల వధ

వియత్నాంలో ఆరు వారాలపాటు జరిగిన పోరాటంలో అమెరికా, దాని మిత్ర దేశాలకు చెందిన 150000 మంది సైనికులనువధించినట్లు వియత్నాంగ్ గెరిల్లాలు ప్రకటించారని న్యూచైనా వార్తా సంస్థ పేర్కొన్నది.

ఖేసాన్‌పై ఉత్తరవియత్నాం దళాల దాడి

సైగాన్, మార్చి 24: వరుసగా రెండవ రోజున నిన్న కూడ ఉత్తరవియత్నాం సైనికులు కేసాన్ సైనిక శిబిరంపై 62వ రవుండ్లు, శతఘ్ని గుండ్లు కురిపించారని అమెరికా సైనిక ప్రతినిధి నేడిచ్చిన పేర్కొన్నారు. ఈ దాడిలో ప్రభుత్వ దళాలకు స్వల్పంగా నష్టం సంభవించిందని, ప్రభుత్వ దళాలు తిరిగి ఆ చుట్టుపట్ల ప్రాంతాలలో గల ఉత్తర వియత్నాం సైనిక స్థావరాలపై దాడులు చేశాయనీ ఆయన పేర్కొన్నారు

ఆరువారాలలో లక్షన్నర శత్రుసైనికుల వధ

వియత్నాంలో ఆరు వారాలపాటు జరిగిన పోరాటంలో అమెరికా, దాని మిత్ర దేశాలకు చెందిన 150000 మంది సైనికులనువధించినట్లు వియత్నాంగ్ గెరిల్లాలు ప్రకటించారని న్యూచైనా వార్తా సంస్థ పేర్కొన్నది.

విమానం కూలి ముగ్గురి మృతి

ఫిలిప్పీన్స్‌లో దుర్ఘటన

మనీలా, మార్చి 24: ఈ పట్టణానికి దక్షిణంగా బటంగాస్ రాష్ట్రంలో నేడు ఒక విమానం కూలిపోయి, అందులో వున్న నలుగురు వ్యక్తులలో ముగ్గురు మరణించారనీ, ఒకరి ఆచూకీ తెలియడం లేదనీ ఫిలిప్పీన్స్ వార్తా సంస్థ తెల్పింది.

హైదరాబాదు, మార్చి 24: ముఖ్యమంత్రి శ్రీకాసు బ్రహ్మానందరెడ్డి, దేవాదాయశాఖ మంత్రి శ్రీ రామలింగారెడ్డి పంటరాగా, పూరీ శంకరాచార్యులవారిని సందర్శించి రాష్ట్ర ప్రభుత్వం తరపున రు. 1116లు, శాలువ సమర్పించారు.

మద్దూరి అన్నపూర్ణయ్య 60 వ జయంతి

రాజమండ్రి, మార్చి 24

భారత స్వాతంత్ర్యపోరాటంలో 14 సం.ల జైలులో ఉన్న సుప్రసిద్ధ జాతీయ వీరుడు, అమరజీవి మద్దూరి అన్నపూర్ణయ్య 60వ జయంతి, ఆంధ్రకేసరి యువజన సంఘంవారిచే పత్రికారచయితల స్థానిక సంఘాధ్యక్షుడు శ్రీ మద్దూరి హనుమంతరావు అధ్యక్షతను జరుపబడినది. స్వర్గీయ అన్నపూర్ణయ్య త్యాగశీలత, స్వాతంత్ర్య పోరాటంలో సదా ముందడుగు, ప్రజ్ఞ, ప్రతిభా విశేషాలు గురించి సర్వశ్రీ ఎం. ఎస్. చారి, డాక్టర్ కృపాసాగర్, గంగాధరరావూరావు, వి. సూర్యనారాయణ, వి.జి. కృష్ణ ప్రభృతులు వివరించి అన్నపూర్ణయ్యగారిపట్ల తమకున్న పూజ్యభావం వెల్లడించారు. (స్వ.వి.)

—:o:—

పానాజి, మార్చి 23:—మార్మగోవాదీవులో నడుకు రవాణా నౌక 'ఎన్‌గాన్'పై పనిచేస్తున్న ఒక ఇంజనీరు 'ఇనుప ఖనిజం' పోడుకు ఎక్కి నుండగా ఆ ఖనిజంపై బడి చనిపోయ్యాడు.

అందరూ, ఉపయోగములో చక్కని పెన్సిల్

MHATRE WRITER



మాత్రే రైటర్

రు. 3

అన్ని పెట్టె దుకాణములలోను అమ్మబడుతుంది పన్నులతో సహా మింతకుమించి ఒక్కొక్క పెన్ను ధర రు. 1 వ్యాపార వివరములకు యి ఎడ్రసుకు వ్రాయండి: జెన్ బ్రాంచెస్ పెన్ కిరో, 79 దేవరకొండ మేనన్, ట్రాన్స్ స్ట్రీట్, బొంబాయి 2.

తయారుచేయువారు
మాత్రే పెన్ & ప్లాస్టిక్ ఇండస్ట్రీస్ ప్రైవేట్ లిమిటెడ్ బొంబాయి 28

Shilpi MP 6/69 Tel

Spot Teas

సేవించండి
స్పాట్ తేనీరు
&
రేయాన్స్ టీ

ప్రతిదేశంలేని ప్రదేశాలకు వ్యాపార లోగట్టాలు కోరుచున్నవి

మేరియా టీ స్టోర్సు,
పోస్టు బాక్సు నెం. 1982, మద్రాసు-1

—Palamount

★ TAX-FREE ★ TAX-FREE ★ TAX-FREE ★ TAX-FREE ★ TAX-FREE ★ TAX-FREE ★ TAX-FREE ★ TAX-FREE ★

ఇప్పుడు పన్నులేని

ఫిక్సెడు డిపాజిట్ స్కీము

★ ★ ★ ★ ★ ★ ★ ★

సేవింగ్సు బ్యాంకు పని నిర్వహిస్తున్న అన్ని పోస్టాఫీసులు క్రొత్త పథకం క్రింద 50 రూపాయల గుణకాలలో డిపాజిట్లను ఇప్పుడు అంగీకరిస్తున్నాయి. ఇది క్రొత్త

పోస్టాఫీసు ఫిక్సెడు డిపాజిట్ స్కీము

ప్రతి 100 రూపాయల డిపాజిట్ 5 ఏండ్ల తర్వాత 125 రూపాయలను తెస్తుంది. వడ్డీ 5% లేక చక్రవడ్డీ 4.55% వుంటుంది. దీనిపై ఆదాయపు పన్ను వుండదు.

పరిమితులు

ఒక్కొక్క వ్యక్తికి ... ... రూ. 25,000
ఇద్దరికి కలిసి ... ... రూ. 50,000

అన్ని డిపాజిట్లు మా పాస్ బుక్కులో వ్రాయబడుతాయి.

12 – ఏండ్ల
నేషనల్ డిఫెన్సు సర్టిఫికెట్లు,
10 – ఏండ్ల
డిఫెన్సు డిపాజిట్ సర్టిఫికెట్లు
కూడ అధిక లాభాన్ని తెస్తాయి.

12- ఏండ్ల నేషనల్ డిఫెన్సు సర్టిఫికెట్లు, గడువు పూర్తయిన తర్వాత 5% చక్రవడ్డీని పన్ను లేకుండా మీకు అందజేస్తాయి.

10- ఏండ్ల డిఫెన్సు డిపాజిట్ సర్టిఫికెట్లు, గడువు తర్వాత 5% వడ్డీని పన్ను లేకుండా మీకు లభింప జేస్తాయి.

5 – ఏండ్ల
క్యుములేటివ్ టైం డిపాజిట్ అకౌంట్లు
10 రూ. డినా వేషనుతో 1 మార్చి, 1968 నగాని, ఆతర్వాత గాని తెరవబడినట్లయితే
అతిరిక్తమైన మెచూరిటీ బోనస్

5 రూ. లభిస్తుంది ప్రస్తుతం పన్నులేకుండా లభిస్తున్న 4.2% చక్రవడ్డీ 4.5% వరకు పెరుగుతుంది.

★ ★ ★ ★ ★ ★ ★ ★

జాతీయ పొదుపు ఉద్యమ సంస్థ

మీకు దగ్గరలో వున్న పోస్టాఫీసులో వివరాలు తెసుకోండి

davp 67/546

★ TAX-FREE ★ TAX-FREE ★ TAX-FREE ★ TAX-FREE ★ TAX-FREE ★ TAX-FREE ★ TAX-FREE ★ TAX-FREE ★

ఆకాశవాణి

[తెలుగులో వార్తలు: ఉ॥ 7, మ॥ 1_50, రా॥ 7; ఆంగ్లంలో వార్తలు: ఉ॥ 8; మ॥ 1_30, రా॥ 6, రా॥ 8.]

బుధవారం, మార్చి 27

హైదరాబాద్_ఎ
(405.4 మీటర్లు)

ఉ: 6.30 వందేమాతరం 6.45 భక్తి రంజని 7.15 వయోలిన్ 7.45 సూక్తి ముక్తావళి 7.50 బజారు ధరలు.

మ: 12.30 కార్మికుల కార్యక్రమము 1.00 మహిళా సమాజం 1.40 చిత్రసీమ

సా: 5.55 స్థానిక ప్రకటనలు 6.05 ప్రాంతీయ వార్తలు 6.30 వ్యవసాయక విషయాలు 7.15 వెలుగు బాట 7.30 లలిత సంగీతం 7.45 విరామ సంగీతం 7.50 పద్య పఠనం 8.00 నాటిక 8.30 గాత్రం 9.45 చిత్రసీమ 10.00 గాత్రం 10.40 జనగణమన.

హైదరాబాద్_బి
(కడప 333.3 మీటర్లు)
(విశాఖపట్నం 322.6 మీటర్లు)

సా: 5.55 నుండి రా: 10.40 వరకు

మ: 2.00 చిత్రపద్రసే 2.20 సుగం సంగీత్ 2.30 శాస్త్రీయ సంగీత్ 2.50 సుగం సంగీత్.

రా: 8.00 చిత్రపద్రసే 8.30 వయోలిన్ 9.00 సుగం సంగీత్ 10.00 జనగణమన.

విజయవాడ

ఉ: 6.00 వందేమాతరం 6.10 భక్తి రంజని 6.45 సూక్తిముక్తావళి 6.50 వాద్య సంగీతం 7.45 హిందీ పాటలు.

మ: 12.30 కార్మికుల కార్యక్రమము 1.00 మహిళా సమాజం.

సా: 5.55 స్థానిక ప్రకటనలు 6.05 ప్రాంతీయ వార్తలు 6.15 వాద్య బృందము 6.30 ఆంధ్రదేశపు జానపదగేయాలు 6.45 వెలుగుబాట 7.15 పంట సీమలు 7.45 ఈ నెల పాట 7.50 వాద్య సంగీతం 8.00 ప్రాక్‌ప్రతిని నాటక రంగం 8.30 చిత్ర తరంగిణి 9.45 లలిత సంగీతం 10.00 వీణ 10.35 జనగణమన.

మద్రాసు_ఎ
(416.7 మీటర్లు)

ఉ: 6.00 వందేమాతరం 6.05 తుది పిడల్‌గర్ 6.30 నేటి కార్యక్రమ వివరణ 6.35 అరుల్‌వాక్కు 6.45 సంగీతామృతం 7.30 పామాలై 8.15 గాత్రం 8.45 చిత్రగానం 9.15 వయోలిన్ 9.45 వీణ 10.00 వీణ.

మ: 11.55 ప్రాంతీయవార్తలు 12.00 కార్మికుల కార్యక్రమము 12.30 గాత్రం 1.00 స్త్రీలకు 1.30 వాద్య గోష్ఠి

సా: 5.30 సంగీత పాటము 5.45 నెల్లిస్పై 6.00 విరామ సంగీతం 6.05 ప్రాంతీయ సెయిదిగల్ 6.15 కార్యక్రమ వివరణ 6.30 క్లారినెట్ 6.45 చిత్రగానం 7.30 వ్యవసాయ దారులకు 8.00 ప్రపంచ రంగస్థల దినోత్సవం 8.10 విరామ సంగీతం 8.15 రూపకము 9.30 వయోలిన్ 10.00 చిత్రగానం 11.00 జనగణమన.

తలనొప్పి

కొంచెం తగ్గింది
సాల్‌జాన్
ఇంకొంచెం తగ్గింది
సాల్‌జాన్

వర్ణరంజితమైన అనేక బాధల నివారిణి
సాల్‌జాన్ సేవించగానే
పూర్తిగా పోయింది.

సాల్‌జాన్ బాధల నుపశమింపజేసి... పునరుద్భవం కలిగించి... విశ్రాంతిని చేకూర్చి... పునరుత్తేజం కలిగించి... ఆత్యంత శీఘ్రంగా పనిజేసే 4 దినుసులు సమపాళాలలో సాల్‌జాన్‌లో వుండడమే దీనికి కారణం.

సాల్‌జాన్ త్వరితంగా నొప్పులపై తీవ్రమే. బాధలనుపశమింపజేసి, జ్వరాలను తగ్గించి, అనేక రకాలుగా పనిజేస్తుందని జ్ఞాపకం వుంచుకోండి.

సాల్‌జాన్‌ను సర్వదా వెంట వుంచుకోండి

సాల్‌జాన్ స్మిత్, స్టానీస్ట్రీట్ & కంపెనీ లిమిటెడ్‌వారి ఉత్పత్తి

146 సంవత్సరాలుగా ఔషధాలను తయారీచేయడంలో పేరు గాంచినది

18, కాన్వెంట్ రోడ్, కలకత్తా-14.

AP 55 3 TEL

గంటల పంచాంగం

శ్రీప్లవంగనామ సం. ఫాల్గుణ బహుళ త్రయోదశి

1968 సం. మార్చి 26 మంగళవారం

మంగళ : త్రయోదశి : రా. 1.51, తతిథిశేష : రా. 4.5, నక్షత్రం : సా 10 27 మొదలు 12.5 వరకు.

1968 సం. మార్చి 27 బుధవారం

బుధ : చతుర్దశి : రా. 2.51, పూ భా : తె. 5.42, నక్షత్రం : సా. 10.54 మొదలు 12.36 వరకు.

ఆంధ్రపత్రిక

ఒరులేయవి యొనరించిన
వరవర యప్రియము తన మనంబునకగు దా
నొరులకు నవి సేయకునికి
పరాయణము పరమ ధర్మపథము కిల్లన్.
(సుభాషితము.)

శ్రీ ప్లవంగనామ సం. ఫాల్గుణ బ. త్రయోదశి మంగళవారం

పురపాలక సంఘాల పరిపాలనా పద్ధతి

—:o:—

పురపాలక సంఘాల పరిపాలనా పద్ధతిని గురించి ఉన్న విమర్శ ఇప్పటిది కాదు. అది పుట్టినప్పటి నుంచి ఉంది. జనంలో గూడా ఈ పురపాలక సంఘాలు ఉండడమే కాని, వాని వలన జరిగే పనులు ఏమీ ఉండవని అనుకోవడం అలవాటై పోయింది. పురపాలక సంఘాలను సూపర్‌సీడ్ చేసి, అధికారాలను కమిషనర్‌కు అప్పగించినప్పుడు పనులు జరగడం, అవి మామూలుగా నడుస్తున్నప్పుడు, పనులు అంతగా జరగకపోవడం కూడా ఒక రకంగా విచిత్రంగానే కనిపిస్తుంది. ఈ శీకమైన విపరీత స్థితికి కారణం ఏమిటో తెలుసుకుంటే, ఈమధ్య పాలిటీలు నడుస్తున్నట్టు చెప్పబడుతున్న అధ్వాన్న స్థితికి కారణాలు వాని అంతిమ అవి బయటికి వస్తాయి.

పురపాలనాధికారాన్ని ప్రజా ప్రతినిధుల వరం పగిసినప్పుడు, ప్రజల సౌకర్యాల సంగతి, నగరంలో పారిశుద్ధ్యము, మంచినీటి సరఫరా, మురుగు నీటి పారుదల సౌకర్యం, మొదలైన పనులైనా కనీసం బాగా జరుగుతాయని ఆశించడం ఎచ్చటనైనా సహజం. కాని మన రాష్ట్రంలో ఇవే మరీ అధ్వాన్నంగా వుంటాయి. కొన్ని పురపాలక సంఘాల క్రింద పనులకన్నా, పంచాయతీలలో పనులు కొంతవరకు బాగా జరుగుతూ ఉండడం ఇప్పట గమనార్హం.

రాష్ట్రంలో పురపాలక సంఘాల పరిస్థితులు ఇట్లా ఉన్నందువల్లనే, పురపాలక సంఘ అధ్యక్షులు సమావేశంలో ముఖ్యమంత్రి శ్రీ బ్రహ్మానందరెడ్డి ఈ పురపాలక సంఘాల వ్యవహారాల గురించి గట్టిగా విమర్శించారు. ముఖ్యమంత్రి ముఖ్యంగా నీటి సరఫరా, మురుగు నివారణ, పారిశుద్ధ్యాలకు సంబంధించిన అధికార వర్గాన్ని పురపాలక సంఘాలలో ప్రజారోగ్యానికి సంబంధించిన ఇంజనీరింగు విభాగం పని చేస్తున్న తీరు పట్ల ఆగ్రహాన్ని అసంతృప్తిని ప్రదర్శించారు. ఈ విభాగాలు సరిగ్గా పనిచెయ్యక పోవడం అన్నది కొత్తి అయితే అనుకోవచ్చు. అది పరిపాటిఅయి పోయింది. ఎవరు విమర్శ చేసినా పాటించే పద్ధతి అయినా అచ్చట ఉన్నదా అన్న అనుమానం కలుగుతూ వస్తున్నది. కాబట్టి ఇప్పట ప్రభుత్వం గట్టిగా పట్టించుకొని, ఏదో నిజంగా చేస్తేనే గాని, పనులు జరిగే పద్ధతి ఏర్పడుతుందా అని గూడా అనిపిస్తున్నది.

పురపాలక సంఘాలకు ఆర్థికి సంబంధమైన చిక్కులు అంటూ వస్తున్న మాట నిజమే. ఈ విషయంలో ప్రభుత్వం గనూ డా చెయ్యగలిగినంతా చేస్తున్నది. కాని ముఖ్యమంత్రి అన్నట్లు, పురపాలక సంఘాలలో పన్నుల బకాయిలు అధికంగా ఉంటున్నాయి. ఆ పన్నులను సరిగ్గా వసూలు చేసి, అప్పుడు, మాకు ఇబ్బంది ఇట్లా ఉంది అని ప్రభుత్వాన్ని అడిగడంలో, ఈ పని మీరు చెయ్యాలి అని కోరడంలో అర్థం ఉంటుంది. అట్లా గాక, అదనుంచి ప్రభుత్వం మీదనే ఆధారపడటం పద్ధతి కాదు; ఎక్కడా కాదు.

మన పురపాలక సంఘాలు సరిగ్గా పనిచేస్తూ ఉండకపోవడానికి రాజకీయాలు మొదలై పని ఎంత వరకు కారణాలో గూడా ఇప్పట ఆలోచించుకోవలసి ఉంది. ఇప్పట ఒక విధమైన ద్వంద్వ పరిపాలన చెల్లుతూ ఉన్నా, అందువల్ల జరగవలసిన పనులకు తబ్బుంది కలుగ వలసిన అవసరం కనిపించదు. పురపాలక సంఘాలు గనుక దక్షతతో పనిచేస్తే, ఈ ద్వంద్వ ప్రభుత్వ పద్ధతి కూడా అంత ఎయి వ్యంజకంగానే పని చేస్తుంది. కాని స్థానికి వివాదాలు పురపాలక సంఘ నిర్మాణంలో సతిఫలిస్తూ ఉన్నందువల్ల, అంతా అస్వవ్యస్తంగా తయారవుతున్నది. పనులు జరగడం లేదు.

రాష్ట్రంలో ఏ పట్టణాన్ని చూచినా మంచినీటి సౌకర్యాలు సరిగ్గా ఉండవు; మురుగు పారుదల సంగతి చెప్పనవసరం లేదు. సందులు మొదలైనవి ఇప్పుడు కుళ్ళు నాటివిగా ఉంటూ ఉన్నాయి. కొత్తగా ఏర్పడిన పురపాలక సంఘాలు ఉన్నాయంటే, వానికి అనుభవం లేనందువల్ల సరిగ్గా పని చెయ్యడం లేదు అనుకోవచ్చు. కాని ఎంతో కాలం నుంచీ ఉన్న పురపాలక సంఘాలలో పనుల పరిస్థితి కొత్త పురపాలక సంఘాలలో జరుగుతున్న పనులకన్నా అధ్వాన్నంగా ఉండటం చూస్తే, ఇప్పట అనుభవము అధికం అవుతున్న కొద్దీ అధ్వాన్న స్థితి పెరుగుతూ ఉంటుందన్న విపరీత ధర్మం ఒకటి సహజమై ఏర్పడిపోతున్నది. ఇది ఎవరికీ కీర్తిని తెచ్చేదిగా లేదు.

పనులు జరిపించడానికి డబ్బు లేదంటే, ఆ డబ్బును సమకూర్చుకోవలసింది పురపాలక సంఘాలే! ప్రభుత్వం తను చెయ్యవలసిన సహాయాన్ని ఎటూ గూడా చేస్తున్నది. ఆ సహాయం కాక, అదనపు సహాయాన్ని కొత్తగా ఏర్పాటు చెయ్యబడిన పురపాలక సంఘాలు కోరడంలో కొంత అర్థం ఉంటుంది. కాని, ఎంతో కాలం నుంచీ పనిచేస్తున్న పురపాలక సంఘాలు కోరడంలో అర్థం కనిపించదు. అసలు రాష్ట్ర ప్రభుత్వమే ఆర్థికమైన ఇబ్బందులలో ఉండి బాధపడుతున్నది. కేంద్రం కూడా రాష్ట్రాలకు చేయి బిగిస్తున్నది. పురపాలక సంఘాలవారు ఈ విషయాన్ని గుర్తించి, తమ పరిస్థితులను దక్కబెట్టుకొని, తమకు ఇప్పుడు ఉండుకున్న ఆర్థిక వనర్లను చక్కగా సమీకరించుకొంటే జరగవలసిన పనులు ఇప్పటికన్నా బాగా జరుగుతాయి.

అయూబ్ తర్వాత ఎవరు?

పాకిస్తాన్‌లో తీవ్ర ఊహాగానాలు

న్యూఢిల్లీ, మార్చి 24 : అయూబుఖాన్ తర్వాత ఎవరు?

క్యాంబెల్—ఇ— పిండాబాద్ (విప్లవపిత) గా అభిమాన ప్రజానీకం పిలుచుకొనే పాకిస్తాన్ అధ్యక్షులు అయూబుఖాన్, నిన్న పాకిస్తాను దినోత్సవ సందర్భంగా సాయుధబలగాల వందన స్వీకారానికి స్వయంగా రాకపోవడంతో ఈ ప్రశ్నకు అత్యధిక ప్రాధాన్యం ఏర్పడింది.

ముస్లింలకు ప్రత్యేక దేశం కావాలని చారిత్రాత్మకంగా లాహార్‌లో తీర్మానం జరిగిన రోజు స్మారకంగా జరుగుతున్న నిన్నటి ఉత్సవానికి అధ్యక్షుడు ఒక సందేశం మాత్రం పంపడం ప్రజలను చాలా నిరాశ మనస్సులను చేసిందని పాకిస్తాన్ పరిశీలకులు గమనిస్తున్నారు. దానికితోడు, ఆయన స్వయంగా రేడియోలో ప్రసంగించడంగాని, టెలివిజన్ ఇంటర్వ్యూ ఇవ్వడం గాని, పత్రికల్లో ఆయన తాజా చాయా చిత్రం ప్రచురితం కావడం గాని జరక్కపోవడంతో, ఆయన ఆరోగ్యాన్ని గురించి ప్రచారంలో వున్న వదంతులకు కొత్త రూపం సంతరించుకోవడం.

అధ్యక్షుడు పూర్తిగా కోలుకున్నారనీ తిరిగి తమ విధులు నిర్వహించుకుంటున్నారనీ ఈ వారారంభంలో జరిగిన పత్రికా ప్రకటనను పాకిస్తానులో నాతామంది యథాతథంగా నమ్మలేదు. (యు. ఎస్. ఐ.)

—:o:—

రష్యాకు భారత్ లొంగుబాటు

శ్రీ రంగా విమర్శ :

'న్యూయార్క్ టైమ్స్'లో లేఖ

న్యూయార్క్, మార్చి 24 : స్వతంత్ర పార్టీ అధ్యక్షుడు శ్రీ ఎన్. జి. రంగా నేడు "న్యూయార్క్ టైమ్స్" పత్రికలో ఒక లేఖ వ్రాస్తూ, భారతదేశం రష్యా వ్రాపుదేతలో ఉన్నదని విమర్శించారు. ఆస్వేయాసియాకు సంబంధించి తటస్థంగా వున్నందుకు కూడా భారతదేశాన్ని ఆయన విమర్శించారు.

సంయుక్త అరబ్ రిపబ్లికు అధ్యక్షుడు శ్రీ నాసర్‌ను కూడా శ్రీ రంగా యూరోపులో విమర్శించారు. కొంతమంది ముస్లింలు, ప్రభుత్వ మిత్రులు మినహా, భారతదేశ ప్రజలంతా ఇజ్రేల్ సాధించిన ఫలితాలను ప్రశంసించారన్నారు.

ఢిల్లీలో జరుగుతున్న సమితి వాణిజ్య, అభివృద్ధిదేశాల మహాసభను ప్రస్తావించి, వాణిజ్యంలోని అసమానత్వంవల్ల సంపన్న పెట్టుబడిదారీదేశాలలోఉన్న వ్యవసాయ దేశాలకు న్యాయం చేకూర్చడంలో ఒక్కసారిగా అంగీకరిస్తామని మేము భావించడంలేదనీ, కాని లూ అసమానత్వం త్వరలో సరిదిద్దబడగలదన్న ఆశతోనేఉన్నామనీ శ్రీ రంగా పేర్కొన్నారు.

—:o:—

"గాంధేయవాదికి సన్మానం"

ఆంధ్ర గవర్నర్ పదవిపై ఖంధూభాయ్ వ్యాఖ్య

అహమ్మదాబాద్, మార్చి 25 : ఆంధ్రప్రదేశ్ గవర్నర్ పదవిని స్వీకరించనున్న శ్రీ ఖంధూభాయిదేశాయ్ నిన్న తమ కొత్త పదవి 'గాంధియతత్వాన్ని అనుసరించే వ్యక్తికి చేసిన సన్మానం' వంటిదని పేర్కొన్నారు.

మహాత్మాగాంధి స్థాపించిన జవుళి కార్మిక సంఘం ఏర్పాటు చేసిన సన్మానసభలో సన్మానానికి బదులు చెబుతూ, దేశం రాజకీయంగా, సాంఘికంగా సంధియుగంలో పయనిస్తున్నదనీ, ప్రస్తుతం బాల్యావస్థలో ఉన్న భారత ప్రజాస్వామ్యం దృఢతరంగా ఆవిర్భవించగలదనీ ఆయన చెప్పారు.

జవుళి కార్మిక సంఘానికి శ్రీ దేశాయ్ చేసిన సేవలను అంతకుముందు శ్రీ ఎన్. ఆర్. వాసవదా, శ్రీ శంకర్‌లాల్‌బాంకర్ ప్రస్తుతించారు. (యు.ఎస్.ఐ.)

—:o:—

రాజమండ్రి పుర పాలక ఎన్నికలు

చురుకుగా పోలింగ్

రాజమండ్రి, మార్చి 25: రాజమండ్రిలో నేటి ఉదయం 7 గంటలకు పురపాలక సంఘం ఎన్నికలు ప్రారంభమయ్యాయి.

కార్మికులు అధికంగా ఉన్న వార్డులలో పోలింగ్ మమ్మరంగా సాగుతోంది. వోట్లు వేసేందుకు వోటర్లు పెద్ద క్యూలలో నిలబడి ఉన్నారు.

మధ్యాహ్నం 12 గంటలకు చాలా వార్డులలో 30 నుంచి 42 శాతం వరకు వోట్లు పోలయ్యాయి.

12, 13, 16, 20, 25 వార్డులలో ఉదయం పెద్దక్యూలు ఉన్నాయి. పోలింగ్ ప్రశాంతంగా సాగుతోంది.

27 జనరల్ స్థానాలకు, ఐదు మహిళల, మూడు హరిజన్ రిజర్వు స్థానాలకు పోలింగు జరుగుతోంది.

15వ వార్డు నుంచి జనరల్ స్థానానికి పట్టణ కాంగ్రెస్ కార్యదర్శి శ్రీ జి. సదాశివ రావు పోటీ లేకుండా ఎన్నికయ్యారు.(స్వ.వి.)

—:o:—

సభలు - సమావేశాలు

కృష్ణాజిల్లా ట్రాక్టర్సు వోనర్స్ అసోసియేషను సర్వసభ్యసమావేశము ది.31-3-68 వ తేదీ ఆదివారం ఉదయం 9—00 గం. లకు విజయవాడ—2 కమ్మపోస్టలులో జరుగుతుందని యలమంచిలి రాజారావు (కన్వీనర్) తెలుపుతున్నారు.

సింహావలోకనం:

ఐక్య సంఘటనలు - కాంగ్రెసు

ఉత్తర భారతంలో చాలాచోట్ల రాష్ట్రస్థాయిలో రాజకీయాలు తిరిగి మొదటికి వచ్చాయి. ఇదివరలో ఒక ఐక్యసంఘటన ప్రభుత్వం వెంబడి నురోకటి తుడిచి పెట్టుకుని పోయింది. ఇప్పుడు మళ్ళీ ఆ విధంగానే ప్రభుత్వాలు పతనం కావటం ప్రారంభ మైంది.

పశ్చిమబెంగాల్లో పి.సి. ఘోష్ ప్రభుత్వం కూలిపోవటం, బీహారులో మండల్ యొక్క ప్రయోగం విఫలం కావటం ఈ అంశాన్ని బలంగా సూచిస్తున్నాయి. కొన్ని రాష్ట్రాల్లో కొత్తగా ఎన్నికలు జరుపుకోనున్నారు. మరికొన్ని రాష్ట్రాలలో ప్రస్తుతం ఉన్న శాసనసభలను అలానే ఉంచి వాటిలోనే కొత్త ఒప్పందాలు చేసుకోవటానికి ప్రయత్నాలు జరుగుతున్నాయి. ఎన్నికలు జరిగే రాష్ట్రాలలోగాని, కొత్త ఒప్పందాలకు ప్రయత్నాలు జరుగుతున్న రాష్ట్రాలలోగాని ఇటుపై ఏం జరుగుతుందో ఇప్పటికింకా మరీ స్పష్టంగా తెలియటంలేదు.

కాంగ్రెసుకు వ్యతిరేకంగా అన్ని పార్టీలు ఏకమయ్యే దోరణివల్ల, ప్రయోజనం లేక పోయింది. అందువల్ల కాంగ్రెసేతర పార్టీలు ఆ దోరణిని విడిచిపెట్టకముందు సాగిపోవటానికి సిద్ధంగా ఉన్నాయా అన్నది ఇప్పుడు గడ్డు ప్రశ్న. ఈ ప్రశ్నకు సమాధానం కాంగ్రెసేతరపార్టీల వద్ద లేదు. అది కాంగ్రెస్ వద్ద ఉన్నది. కాంగ్రెసు ఈనాడు బలహీన స్థితిలో ఉన్నది. కాని ఈ స్థితిలోకూడా దేశ రాజకీయ జీవనంలో కాంగ్రెస్‌పార్టీయే అన్నిటికన్నా పెద్ద పార్టీగా ఉంది. ఐక్యసంఘటనలను పడగొట్టాలని ప్రయత్నించడం రాజకీయాలలో ఒకరిపై ఒకరు దెబ్బతీసే దోరణులను బలపరచడానికి మాత్రమే పనుపడింది. విభిన్న పరిస్థితులలో ఇచ్చిపుచ్చుకొనే దోరణిని ప్రవేశపెట్టి ఉండవచ్చును. అటువంటి పరిస్థితి ఏర్పడకుండా ఐక్యసంఘటనలను కూల్చడానికే ప్రయత్నం అడ్డుకున్నది.

హైదరాబాద్ సమావేశాలలో కాంగ్రెసు తీసుకున్న పథకం ఫలించకుండాపోయింది. శ్రీమతి గాంధి లోపాయికారిగా తమ అభ్యంతరాలను ప్రకటిస్తూనేవచ్చారు. కాంగ్రెసు పథకం విఫలంకావటం ఆమె అంతరాన్ని సూచిస్తున్నది అని బుజువుచేస్తున్నది. ప్రధాని తన వైఖరి ఇది అని ప్రకటించలేదు.అయినప్పటికీ కాంగ్రెస్ వ్యతిరేక దోరణి అణగారేంతవరకు ఐక్యసంఘటన ప్రభుత్వాలను పడగొట్టే అస్త్రాన్ని లేకిగా తీసుకోవాలని, మంచిసిద్ధాంతాలుఉన్న చక్కని ప్రత్యామ్నాయ ప్రభుత్వాలు ఏర్పడడానికి వీలుకలిగించాలని ఆమె అభిమతం. ఈ వైఖరికి దాదాపు వైఖరికి, లేక ఆ మాటకొస్తే శ్రీ అతుల్యఘోష్ వైఖరికి ప్రతిపదికంగా లేదా ఏమీలేదు.

వివేకంతో ఆలోచించే క్షణాలలో కాంగ్రెస్ ఉన్నతస్థాయిలో పలువురు బీహారులో మండల్, పంజాబులో శ్రీ లక్ష్మణ్‌సింగ్‌గిల్ వంటి రాజకీయంగా ఒక ప్రత్యేకవర్గానికి చెందిన వ్యక్తులపై పార్టీని పణంగా పెట్టుకోవటంలో ఉన్న ప్రమాదాన్ని గుర్తించారు. కాని రాష్ట్ర స్థాయిలో మితిమీరిన ఉత్సాహం కలవారు వారివారి ఇష్టానుసారము నడుచుకోకుండా ఈ పెద్దలు అడ్డగించలేకపోయారు.

ముందుకు సాగిపోవాల్సివచ్చినప్పుడు శ్రీ అతుల్యఘోష్‌వంటివారికి వేరే గత్యంతరం లేకపోయింది. వారు అట్టి అమితోత్సాహంకల కాంగ్రెస్‌వారుల దోరణినే అవలంబించాల్సి వచ్చింది. లేదంటే రాష్ట్రపార్టీలలో వారు బలమైన పద్ధతును పోగొట్టుకోవాల్సి ఉండేది. ఈ వ్యక్తిగత ప్రయోజనాలు కాంగ్రెసుఉన్నతస్థాయిలో చీలికలు తెచ్చాయి. దానితో సంఘటనలను నడిపించే సామర్థ్యం వారికి తగ్గిపోయింది. బీహారు కాంగ్రెసు చిన్నాభిన్నమై పోతూవుంటే కేంద్ర నాయకులు ప్రక్కగా నిలబడి చూస్తూ ఉండిపోయారు. వారు పూర్తిగా నిస్సహాయ స్థితిలో ఉన్నారని చెప్పటానికి ఇంతకన్నా మంచి ఉదాహరణ ఉండదు.

రాష్ట్రస్థాయిలో ఈ అమితోత్సాహానికి కారణం అంత హర్షాన్ని కలిగించదు. పశ్చిమ బెంగాల్లో ఐక్యసంఘటన రక్తపు మడుగులో స్నానం చేస్తామని, అంతకన్నా ఘోరానికి పూనుకుంటామని బెదరించి తనంతటతాను తెలివి తక్కువని చేసింది. అది కాంగ్రెసు వారు వ్యవహారాన్ని మరుగుపరిచింది. బీహారులో మాజీ కాంగ్రెస్ మంత్రులపై న్యాయ విచారణ పత్తిడి తేవాలని ఐక్యసంఘటన ప్రభుత్వం నిర్ణయించడంతో ఆ ప్రభుత్వాన్ని పడగొట్టే ప్రయత్నానికి తొందరగా పూనుకోవాల్సి వచ్చింది. జనవరి 19వ తేదీన చార్జిషీటును ప్రకటించారు. జనవరి 25వ తేదీన మంత్రి వర్గాన్ని తొలగించారు.

పంజాబులో సంత్‌ఫతేసింగ్‌ను దెబ్బతీయటానికి కాంగ్రెసువారికి శ్రీ లక్ష్మణ్‌సింగ్‌గిల్‌నులు వైసహకారంగా కనపడ్డారు. ఐక్యసంఘటన ప్రభుత్వాన్ని పడగొట్టకన్నా(కోమణి గురుద్వార ప్రబంధక్ కమిటి(ఎస్.జి.పి.సి.) లో వీలికలు తేవటమే వారికి ముఖ్యమైన లక్ష్యమై పోయింది. ఈవిధంగా మతసంబంధమైన రాజకీయాల్లో ప్రవేశించటంవల్ల వారికి ఎటువంటి ప్రయోజనం లేకపోయింది. ఎస్.జి.పి.సి. ఫిబ్రవరి నెలలో సమావేశమైనప్పుడు మొత్తం 152 మంది సభ్యులలో 103 మంది సంత్‌ఫక్షాన ఉన్నారని, ఆ సంఘంపై ఆయనకు ఇంకా పూర్తి ఆధిపత్యం ఉన్నదని తేలిపోయింది. కాంగ్రెసునుండి సిక్కులను బైటికి తీసుకురావటం మరో అడుగు ముందుకు సాగిపోయింది.

రాజకీయాల పని ఏమిటంటే అధికారాన్ని సంపాదించటం. రాష్ట్ర కాంగ్రెసు పార్టీలు చేస్తున్న ప్రయత్నాలను ఈ కారణం చెప్పి సమర్థింపవచ్చును. కాని భవిష్యత్తులో అధికారాన్ని ఇంతకన్నా సుస్థిరంగా పిడికిలిలో ఉంచుకునే అవకాశాన్ని పడుచేసుకున్నా, ఈనాడే అధికారాన్ని సంపాదించుకోవాలనున్న సందర్భాలలోకాదు, ఇతర సందర్భాలలో మాత్రమే వాటి ప్రయత్నాలను సమర్థించవచ్చును. కాంగ్రెసు వాదులకు తమ మార్గాన్ని రూపొందించుకొనటంలో ఈ ప్రాతిపదిక పరీక్షనే వర్తింపజేస్తూ ఉండాలి. దురదృష్టవశాత్తు ఈతీసుకునుండి ఆకోసవరకు ఇది క్లిష్టమైన, సవాలు చేసే ఘట్టంగాఉన్నది. కాంగ్రెసుకు పనిచేసే అధ్యక్షుడు లేకపోవటం పెద్ద అవరోధంగా ఉన్నది.

శ్రీ కామరాజు అధ్యక్ష పదవినుండివిరమించనికి చాలా రోజులముందే ప్రయోజనంలేని వారుగా తయారైనారు. ఆయన తత్వాత అధ్యక్ష పదవికి వచ్చిన శ్రీ నిజలింగప్ప స్వరాష్ట్రంలో అధికారానికన్నా ఈ జాతీయపదవికే ప్రాముఖ్యం ఇచ్చేదీ, లేనిదీ ఇంకా నిర్ణయించుకోలేదు. బీహారు కాంగ్రెసు వాదులలో అసంతృప్తులైనవారిని కలుసుకుని మాట్లాడే నిమిత్తం బీహారు వెళ్లిరావడానికి ఆయనకు వీలుకలేకపోయింది. ఈ వ్యవహారంగా ఏర్పాటుచేసుకోవాల్సిన బాధ్యత ఆ నివాసం శ్రీమతి గాంధిపై పడింది. ఆమె శ్రీ జగ్జీవన్‌రాం, డాక్టర్ రాంసుభాగ్‌సింగ్‌ద్వారా తాను చేయగల్గినదంతా చేశారు.పార్లమెంటు సమావేశాలు జరుగుతూ ఉండగా ఈ ఇద్దరు మంత్రులు వారాంతంలో తమస్వరాష్ట్రంలో సామరస్యాన్ని కుదిర్చే వ్యవహారాన్ని గురించి ఆలోచించారు. దానితో ఇప్పుడు మనం చూస్తున్న ఫలితాలు వెల్వడ్డాయి. కేంద్ర యంత్రాంగం రాష్ట్రపార్టీలలో గడ్డు పరిస్థితి ఏర్పడినప్పుడుఎప్పుడూ ఈ సందర్భంలో చూపించినంత తక్కువ శ్రద్ధను చూపలేదు.

పంజాబులో సంత్‌ఫతేసింగ్‌గిల్ మధ్యవర్తిత్వం లేకుండా ఈ ఉభయ కులాల వారిని సమాధానపరచటం ఇప్పుడు సరిగా కష్టమైపోతుంది.

పంజాబులో కాంగ్రెసు ఇంకా ఒకటి ఆలోచించుకుని వున్నది. కాని శ్రీ లక్ష్మణ్‌సింగ్‌గిల్ మైనారిటీ ప్రభుత్వాన్ని క్రిందికి తీసివేయాలని శాసనసభలోని కాంగ్రెసు పక్షం నాయకులు శ్రీ రారీవాలాకు చేతులు దురద పెడుతున్నాయి. అయితే ప్రస్తుతానికి ఆగాలని ఆయనకు నచ్చచెప్పటం జరిగింది—ఈ సందర్భంలో శ్రీ నిజలింగప్ప జోక్యం కల్గించుకున్నారు. కాని నిర్ణయం ఆయన చేతుల నుండి జారిపోవచ్చును. బీహారు సమానాలో పంజాబులో ఐక్యసంఘటన కాంగ్రెసు శాసన సభ్యులలో ఒక వర్గాన్ని కలుపుకొనటానికి గట్టి ప్రయత్నం చేస్తున్నది. కాంగ్రెసు వ్యవహరించిన పద్ధతులలోనే సిక్కు కాంగ్రెసు వాదులను కాంగ్రెసునుండి బైటికి తీసుకురావటానికి అకాలీ విజ్ఞప్తిని ఉపయోగిస్తున్నది. ఇది బాగానే పనిచేయవచ్చును. శ్రీ రారీవాలా కాంగ్రెసు—అకాలీ సామరస్యాన్ని ఆశిస్తున్నారు. శ్రీ గిల్‌ను పోట్టేలుగా ఉపయోగించి సంత్‌ను పడగొట్టే ప్రయత్నాన్ని ఆయన పూర్తిగా వ్యతిరేకిస్తున్నారు. కాంగ్రెసు ప్రస్తుతం అనుసరిస్తున్న ఉపాయాల విషయంలో కాంగ్రెసు వాదులలో అభిప్రాయ భేదాలు ఉన్నాయి. ఈ అంశం అకాలీల ఐక్యతకు దోహదం ఇవ్వగలదు.

పంజాబులో సభాపతి రాజ్యాంగ సంబంధమైన గడువు పరిస్థితిని తెచ్చిపెట్టారు. ఈ పరిస్థితి వల్ల అప్పందాలపై దుష్ప్రచారాలను తెచ్చిపెట్టవచ్చును. ఈ విషయాన్ని కూడా మనం మరిచిపోకూడదు. శ్రీ గిల్ బడ్జెటు ఆమోదింపజేయటంలో విఫలం అయినందుకు ఆయనపరిచిన పద్ధతులు ప్రభుత్వంచేసిన ఉన్నాయి. ఆ పద్ధతులు ఆయనను తాత్కాలికంగా కాపాడివుండవచ్చును. కాని వాటివల్ల కాంగ్రెసుపార్టీలో ఆయనపట్ల వ్యతిరేకత పెరిగిపోవటంకూడా జరిగింది. పార్టీపట్ల విదేయత నశించి పోతున్నది. రాజ్యాంగబద్ధ్యత ప్రతిపాదన ఏర్పడింది. ఈ కారణంవల్ల కొద్దివారంలో కేంద్రం ఈ రాష్ట్రం యొక్క పరిపాలనను స్వీకరించవచ్చును. పశ్చిమబెంగాల్లో ఇదివరకు జరిగినదే మళ్ళా పునరావృత్తం అవుతుందన్న మాట.

రాష్ట్రస్థాయిలో ఇప్పుడు రాజకీయరంగంలో జరుగుతున్న ప్రయత్నాలు కాంగ్రెసేతర పార్టీలలోకూడా చీలికలను తెచ్చి పెడుతున్నాయి. ఉదాహరణకు బీహారులో ఎస్.ఎస్.పి. నుండి అనేకమంది శ్రీ మండల్ యొక్క శోషిత్ దల్‌లోకి మారిపోయారు. యు. పి. లో శ్రీ చరణ్‌సింగ్ వైఖరిపై (కొత్త నాయకుడిని పట్టుకున్నప్పటికీ అటు పరిస్థితికి పరిష్కార మార్గం ఇంకా ఆయన చేతులోనే ఉన్నది) పార్టీలో విభిన్న అభిప్రాయభేదాలు విపరీతంగా బయటపడుతున్నాయి. ఈ విధంగా చీలికలు పెరుగుటకే పంజాబు, బీహారు, పశ్చిమ బెంగాల్, కాస్త తక్కువగా యు.పి.లో ఐక్య సంఘటనలు అధికారంలోనుండి తొలగింపబడిన అనంతరంకూడా సమైక్యత బాధను కొంతవరకు నిలబెట్టుకొగలుగుతున్నాయి.

ఇది కనిపెట్టి చూడాల్సిన సంఘటన. ఐక్య సంఘటనలోకి చేర్చేరు పార్టీలు అనుభవం పెంచి బాగుపడ్డ సూచనలు కొన్ని కనపడుతున్నాయి. అధికారంలో ఉన్నప్పుడు తమను సంరక్షించుకొనటం ఏ ఒక్క పార్టీకి చేతు చేయలేదని పార్టీలు గుర్తిస్తూ ఉండవచ్చును. అని ఇప్పుడు తగాదాలు మానివేయటానికి సిద్ధపడితే, కాంగ్రెసు రూపొందించలేక పోయినటువంటి కొత్త రాజకీయ సంధాను సాధించవచ్చును.

ఇది జరుగుతుందో, లేదో ఇప్పుడప్పుడే చెప్పలేం. ఈ కలిగిస్తున్న సూచనలకన్నా కంగారుపాటు కలిగిస్తున్న సూచనలే ఎక్కువగా ఉన్నాయి. బీహారులో నాయకత్వ సమస్యపై ఏకాభిప్రాయాన్ని సాధించటం కష్టమై పోతున్నది. అందుకు రాంగర్‌రాజా కారకులు. ఆయనకు శ్రీ భోలాపాశ్వాన్ ఎన్నికకావటం, ఇష్టం లేదని తెలుస్తున్నది. యు.పి.లో ఎస్.ఎస్.పి. ఎంతో తంటాలు పడుతున్నది. పశ్చిమ బెంగాల్ ప్రబల స్థానంలో ఉన్న అతివాద కమ్యూనిస్టుపార్టీకి, తన తీవ్ర వాదులకే సవాలు చేస్తున్నందువల్ల ఐక్యసంఘటనలోని ఇతర పార్టీలను సమాధానపరచటం నానాటికీ కష్టమై పోవచ్చును. పంజాబులో మధ్యంతర ఎన్నికల సమరం (పశ్చిమ బెంగాల్లోమాదిరిగానే సభాపతి తొలగింపు ఈ ఎన్నికలకు దోహదం ఇచ్చింది,) సిద్ధాంత సంబంధమైన కారణాలకు కమ్యూనిస్టుపార్టీ, జనసంఘం తగువులాడుకుంటున్నప్పటికీ, తొందరగా సమైక్యతను సాధించివేయడుతున్నది.

ఇంత గొడవ జరుగుతున్నప్పటికీ తాము ఇచ్చేకుండా నిలబడాలన్నఆకాంక్షఉండవచ్చును. ఇది పార్టీకి కొరకే కాకుండా దేశం కొరకు కూడా అవసరమే. ప్రస్తుతం రాజకీయాలు పరిణామ దశలో ఉన్నాయి. ఈ స్థితిలో ఏకపక్ష పరిపాలన సాధ్యంకాని విస్తారమైన ప్రాంతాలు ఉన్నాయి. వెనుకనుండి ఆసరా ఇవ్వబడిన మైనారిటీప్రభుత్వాలుకూడా కూలిపోతున్నాయి. ఇది కాంగ్రెసుకు బాధాకరమైన విషయం భాధ్యతా భావంకల పార్టీ ఏదీ కూడా ప్రస్తుత అస్థిర పరిస్థితిని నిలబడి పోనిస్తే అది ప్రమాదం అన్న సంగతిని గుర్తించకుండాపోదు. ఈవిషయమైనా హెచ్చరికే అవసరమైతే ఆ హెచ్చరికను శ్రీ జడ్. హెచ్. వారి చేసే ఉన్నారు. ఆయన సరిహద్దు అవతల నుండి మనదేశాన్ని సందర్శించడానికి వచ్చారు. మైనిక ప్రభుత్వం ఏర్పడకముందు పాకిస్తాన్‌లో ఉన్న పరిస్థితి, ఈనాడు భారత్‌లో ఉన్న పరిస్థితిమధ్య ప్రమాదకరమైన పోలిక కనపడుతున్నదని ఆయన హెచ్చరించారు.

భారతదేశంలోని స్థితిగతుల్లో అధికారంలో ఉన్న వ్యక్తికి అవకాశం తక్కువగా ఉండవచ్చును. కాని అధికారం తత్వం వేరే మునుగు అను భరించవచ్చును. మూడు రాష్ట్రాలలో రాష్ట్రపతి పరిపాలన ఏర్పడింది. (ఎన్నికల అనంతరం ఏడాదిలో ఎన్నులుగు ప్రభుత్వాలు పతనమైనాయి) కాంగ్రెసుకు, కాంగ్రెసు ప్రభుత్వాలకు ఇది ఒక హెచ్చరిక.

(స్టేట్స్‌మన్ సౌజన్యంతో)

బొంబాయి కార్పొరేషన్‌కు ఉద్ధృతంగా శివసేన పోటీ

బొంబాయి, మార్చి 25:—బొంబాయి నగర పాలక సంఘంలో పాలకపక్షమైన కాంగ్రెసుకు, అధికార ప్రతిపక్షమైన సంపూర్ణ మహారాష్ట్ర సమితికి సవాలుగా శివసేన రంగంలోకి దుమకడంతో, మార్చి 26న జరగనున్న నగరపాలక సంఘం ఎన్నికలు విస్తృత ఆసక్తికి కారణభూతమైనాయి. సంపూర్ణ మహారాష్ట్ర సమితికి ఎస్. ఎస్. పి., ఉభయ కమ్యూనిస్టు పార్టీలు, రైతు కూలీ పార్టీ ఉన్నాయి.

నగరపాలక సంఘంలో ఉన్న మొత్తం 140 స్థానాలకు 31 మంది నామినేషన్లతో సహా 719 మంది అభ్యర్థులు పోటీ చేస్తున్నారు. వీరిలో కాంగ్రెసుతరఫున 124మంది, శివసేన తరఫున 97 మంది, జనసంఘం తరఫున 70 మంది, స్వతంత్ర పార్టీ వారు 46 గురు, మితవాద కమ్యూనిస్టులు 37 మంది, అతివాదులు 10 మంది, ఎస్. ఎస్. పి. 36 గురు, పి. ఎస్. పి. 32 మంది, రిపబ్లికన్ పార్టీ 15 మంది, రైతుకూలీ పార్టీ 9మంది, ముస్లింలీగ్ 15 మంది, సివిల్ ఫ్రంట్ 32 మంది, ఇండిపెండెంట్లు 196మంది ఉన్నారు.

ప్రస్తుత నగరపాలక సంఘంలో ఉన్న 131 మంది సభ్యులలోను 72 మంది కాంగ్రెసు, 27 మంది స

మార్కెట్ ధరలు

విజయవాడ ప్రెసిడెంట్ మార్కెట్ యందు డైరెక్టరు వేడ అందచేసిన 23—3—68 నాడు అత్యుత్తమం అయిన కొనుగోలుచేసి; వ్యవసాయ వంటలు చేసిన ధరల కంటాలు. ధరలు—క్వింటాలుకనగా 100కిలోగ్రాముల లేదా 220 పౌండ్ల పొనల నంచి, బర్రులు నమ్మలు మొదలు ధరలురూపాలు, పైసలలో

ధాన్యం

సంబర	55—00
జి ఇ బి 24	55—00
కివిడి	55—00
సన్నాలు	55—00
మొవసన్నాలు	55—00
మొలకొలుకులు	55—00
అక్కులు	46—00

మిల్లు ఓయ్యం:

సంబర	86—42
జి ఇ బి 24	86—42
కివిడి	86—42
సన్నకపు కాటుకలు	86—42
సన్నాలు	86—42
మొవసన్నాలు	86—42
మొలకొలుకులు	86—42
అక్కులు	72—69

జనపనార:

విజయనగరం	1వ రకం	—
	2వ రకం	—
	3వ రకం	—
ఆముదాలవలస	1వ రకం	82—66
	2వ రకం	77—33
	3వ రకం	72—00
కలకత్తాలో ఎస్పాంబాటం		104—49

వేరుశెనగ కాయలు.

విజయవాడ	86—95
తెనాలి	90—40
విజయనగరం	—
అనంతపురం	—
చిత్తూరు	88—00
కడప	91—00
ఆముదాలవలస	93—02
మచిలీపట్నం	85—00
నంద్యాల	92—50
ఆదోని	101—87

వేరుశెనగ పప్పు.

చిత్తూరు	126—00
కడప	130—00
విజయవాడ	125—00
నంద్యాల	123—33
విజయనగరం	—
ఆదోని	132—00
ఆముదాలవలస	138—00
మచిలీపట్నం	132—00

వేరుశెనగ నూనె

చిత్తూరు	256—00
తెనాలి	265—00
అనంతపురం	—
విజయనగరం	—
నంద్యాల	247—50
విజయవాడ	256—60
గుంటూరు	262—50
ఆదోని	245—00
ఆముదాలవలస	270—00
మచిలీపట్నం	260—00

అవరాలు. కందులు.

విజయవాడ	116—00
రాజమండ్రి	—
విజయనగరం	—
పార్వతీపురం	120—00
ఒంగోలు	—
గుంటూరు	120—00

మినుములు:

విజయవాడ	112—00
రాజమండ్రి	—
విజయనగరం	100—00
ఆముదాలవలస	120—00
పార్వతీపురం	125—00
ఒంగోలు	120—00
గుంటూరు	

పెసలు:

విజయవాడ	102—00
రాజమండ్రి	—
గుంటూరు	120—00
విజయనగరం	—
ఆముదాలవలస	100—00
ఒంగోలు	120—00
పార్వతీపురం	110—00

శనగలు:

విజయవాడ	130—00
గుంటూరు	127—00
విజయనగరం	—

జీడిపప్పు.

వేటపాలెం అమెరికన్‌రకం	1072—72
ఇండియన్	904—54
బద్దలు	745—45
ముక్కలు	572—72

మోరి:

అమెరికన్	—
బద్దలు	—
ముక్కలు	—

బెల్లం—1వ రకం

ఆకనపల్లి	175—00
హిందూపురం	170—00
చిత్తూరు	142—50
తాడేపల్లిగూడెం	—
తుని	150—00

2వ రకం:

ఆకనపల్లి	157—50
హిందూపురం	150—00
చిత్తూరు	135—00
గాడేపల్లిగూడెం	—
తుని	130—00

3—వ రకం:

ఆకనపల్లి	146—50
హిందూపురం	130—00
చిత్తూరు	125—00
తాడేపల్లిగూడెం	—
తుని	120—00

వనస్పతి—లోకల్యులు.

ముగ్గురాళ్	202—00
కడప	176—00

దుంపలు:

ముగ్గురాళ్	149—00
కడప	158—00

పచ్చిమిర్చి—లావురకం:

విజయవాడ	25—00
ఏలూరు	35—00
రాజమండ్రి	—

పచ్చిమిర్చి—సన్నరకం:

విజయవాడ	30—00
ఏలూరు	35—00

నువ్వులు:	ఎర్రవి	నల్లవి
తుని	157 33	146 66

చింతపండు:

హిందూపురం	ఒకటవ రకం	160—00
	రెండవ రకం	140—00
చిత్తూరు		130—00
పొగాకు ఉత్తరాది విజయవాడ		220 00

నిమ్మకాయలు (1000కి) పెద్దవి:

విజయవాడ	35 00
ఏలూరు	35 00
తెనాలి	30—00

నిమ్మకాయలు: చిన్నవి;

విజయవాడ	20—00
తెనాలి	20—00
ఏలూరు	22—00

ప్రత్తి:

ఆదోని	ముంగారి	125—00
	ఫారం	122—00
	లక్ష్మి	140—00

దూది:

ఆదోని	ఫారం	320—00
	లక్ష్మి	335—00

ఉల్లిపాయలు:

తాడేపల్లిగూడెం	బళ్ళారి రకం	25—00
తాడేపల్లిగూడెం	తిరువూర్‌రకం	25—00
విజయవాడ		—
హిందూపురం	బళ్ళారి	25—00
	నాటు	30—00
కడప	బళ్ళారిరకం	20—00

జొన్నలు:

అనంతపురం—	తెల్లవి	—
అనంతపురం—	పచ్చవి	—

నెయ్యి:

ఒంగోలు	750 00
గుంటూరు	810—00

మిర్చి:

గుంటూరు:	1వ రకం	168—00
	2వ రకం	150—00
కడప	లావురకం	210—00

పచ్చవి:	1వ రకం	2వ రకం
తుని	170—00	145—00

కొబ్బరి కాయలు 1000కి)

విజయవాడ:	కొత్తవి	390—00
	పాతవి	490—00
రాజమండ్రి:	కొత్తవి	—
	పాతవి	—
పాలకొల్లు:	కొత్తవి	350—00
	పాతవి	420—00

శుక్లాకు లోక్‌సభలో ఖాదిల్కార్ మందలింపు

పశ్చిమబెంగాల్ సలహాసంఘం ఖర్చుపై మంత్రి ప్రకటనకు ఉపసభాపతి విమర్శ

న్యూఢిల్లీ, మార్చి 26:

పశ్చిమ బెంగాల్ సలహాసంఘం పనిచేయడంకోసం సమాహారం నిధినుంచి డబ్బు ఖర్చుపెట్టడం జరగదని, కొద్ది రోజుల క్రిందట విస్పష్టంగా ప్రకటించినందుకు, ఉపసభాపతి శ్రీ ఆర్. కె. ఖాదిల్కార్ నేడు లోక్‌సభలో జోయాంగ శాఖ సహాయమంత్రి శ్రీ వి. సి. శుక్లాను మందలించారు.

పశ్చిమబెంగాల్ శాసనసభ అధికారాల దత్తం) బిల్లుకు, అందులో పొందుపరచబడిన సలహా సంఘం ఖర్చులకు సంబంధించిన ఆర్థిక మెమొరాండం ప్రవేశపెట్టినందుకు ప్రభుత్వాన్ని ప్రశంసిస్తూ, అయితే న్యాయ సంబంధమైన సంశయాలు ఏర్పడినప్పుడు ప్రభుత్వ ప్రతినిధులు మరే లేఖ నిక్కచ్చిగా మాట్లాడలరాదని శ్రీ ఖాదిల్కార్ అన్నారు.

శ్రీ శుక్లా సభకు క్షమాపణ చెప్పుకోవలసి శ్రీయుతులు హిరేన్‌ముఖర్జీ, ఎస్.ఎస్. ద్వివేదీ, బలరామదాస్ టాండన్ మొదలగు సభ్యులు గట్టిగా కోరారు.

న్యాయశాఖ మాజీమంత్రి శ్రీ ఎ.కె. సేన్ మాట్లాడుతూ, ఉపసభాపతి తీర్పును అనుసరించి బిల్లుకు ప్రభుత్వం ఒక ఆర్థిక మెమొరాండంను బలవరుస్తున్నందువల్ల ఈ విషయాన్నింతటిలో వదలివేయాలని చెప్పారు.

ప్రశ్నోత్తరాల కాలం అనంతరం శ్రీ రాఘవరామ (ఎస్.ఎస్.పి.) శ్రీ శుక్లా సభ హక్కులను భంగపరచినట్లు చెప్పారు. పశ్చిమ బెంగాలులో రాష్ట్రపతిపాలన ఉన్నప్పుడు ఏర్పాటయ్యే సలహా సంఘం ఖర్చుల కోసం సమాహార నిధినుంచి డబ్బు తీసుకోవడం జరగదని మార్చి 22న మంత్రి ఖచ్చితంగా చెప్పారని అయన ఆరోపించారు. కేరళ సలహా సంఘం సభ్యుడుగా ఉన్నప్పుడు తనకు ప్రభుత్వం ప్రయాణ ఖర్చులు ఇచ్చిందని, శ్రీ రామసేవక్ యాదవ్ (ఎస్.ఎస్.పి.) చెప్పినప్పుడుకూడా మంత్రి అలాగే వాదించారన్నారు.

శ్రీ శుక్లా ఇచ్చినఅర్థికజాబితాలో సమాహార నిధినుంచి సుమారు 90 వేల రూపాయలు ఖర్చుపెట్టవలసి ఉంటుందని పేర్కొనబడిందని, శ్రీ శుక్లా ఇచ్చాపూర్వకంగా సభనుతప్పుత్రోవపట్టించారు గనుక ఈ విషయాన్ని సభా హక్కుల సంఘానికి నివేదించాలని శ్రీ రామ్ అన్నారు.

శ్రీ మధులిమాయే ఈ ప్రతిపాదనను గట్టిగా బలపరుస్తూ, శ్రీ శుక్లా నిస్సంకోచంగా చెప్పిన పద్ధతిని విమర్శించారు. ఇలాంటి పువరావృత్తం కావని ప్రధాని హామీ ఇస్తే తప్పనిసరిగా సంతోషించేవారమని తాము తమ సూచనను ఎలాగో ఫిర్యాదుగా అయన చెప్పారు.

శ్రీ శుక్లా సంజాయిషీ యిస్తూ, తాము యిదివరకు అవలంబించిన పద్ధతి 1960 లో సభాపతి యిచ్చిన తీర్పుకు అనుగుణమైనదని పేర్కొన్నారు. రాజ్యాంగంలోని 117(3) అధికరణం క్రింద ఖర్చేమీ జరగదని తమ ఉద్దేశ్యమని, సమాహారనిధినుంచి ఎలాంటి మొత్తాలు తియ్యడం జరగదన్నది తమ అభిప్రాయం కాదని, అలాంటి మొత్తాలు పార్లమెంటు నచివాలయంచే ఖర్చుపెట్టబడవలసి వుంటుందని తమ అభిప్రాయమని అయన వివరించారు. అయితే అలా వీల్లేదని, ఆర్థిక పట్టిక జతపర్చాలని ఉపసభాపతి తీర్పుచెప్పినందున దానిని అనుసరించడం జరుగుతున్న దన్నారు.

శ్రీ శుక్లా ప్రకటన సభలో గందరగోళానికి దారితీసింది. శ్రీ దాఖ్ రామ్‌తోపాటు, శ్రీ హిరేన్ ముఖర్జీ కూడా ఈ ప్రకటనకు నిరసన తెలిపారు. మంత్రి యిప్పటికీ తమ తప్పును ఒప్పుకోకపోవడం విచిత్రంగా వున్నదని శ్రీ ముఖర్జీ అన్నారు.

శ్రీయుతులు ద్వివేదీ, నవల్‌గుప్తా కూడా నిరసన తెలిపారు. ఆర్థికపట్టిక లోపభూయిష్టంగా వున్నదని, అందులో నిధుల శీర్షం యిలు సరిగాలేదని శ్రీ నవల్‌గుప్తా అన్నారు.

ప్రభుత్వం సభాపతి సలహాను ఆమోదించినందున ఈ విషయం యింతటితో వదలివేయాలని శ్రీ ఎ. కె. సేన్ అన్నారు.

శ్రీ భాదిల్కార్ శ్రీ సేన్ విజ్ఞప్తిని సమర్థిస్తూ, అయితే శ్రీ నవల్‌గుప్తా చెప్పినది కూడా సబబేనని పేర్కొన్నారు. ఆర్థికపట్టిక అసంపూర్తిగా వున్నట్లు కనిపిస్తున్నదని, ప్రభుత్వం దానిని తిరిగి పరిశీలించాలని అయన చెప్పారు.

గత సంప్రదాయం గురించి శ్రీ శుక్లా చెప్పినదాన్ని కూడా శ్రీ భాదిల్కార్ ప్రస్తావించారు. మునుపటి సంఘటనలు ముఖ్యమే అయినప్పటికీ, కేవలం వాటి ప్రాతిపదికగా తాము తప్పుచర్యను ఆమోదించజాల మన్నారు. నవరించుకోవడం ముఖ్యమని అయన చెప్పారు.

ఈ సమస్య విషయంలో ప్రభుత్వ వైఖరి, పునర్విచారణ మరొక విధంగా వుండివుండవలసిందని శ్రీ భాదిల్కార్ అన్నారు. చట్టానికి సంబంధించిన విషయాల్లో నిక్కచ్చి వైఖరి ప్రదర్శించరాదని చెబుతూ, ప్రత్యేకంగా ఆర్థిక మెమొరాండం అవసరమా కాదో మార్చి 22న న్యాయసంబంధమైన పరిస్థితిని తెలుసుకొని వుండవలసిందని అయన పేర్కొన్నారు.

ప్రభుత్వం యిక జాగ్రత్తగా వుంటుందని ప్రధాని హామీ యిచ్చారు. (యు. ఎన్. ఐ)

ఏలూరులో మంచినీరి సరఫరాకు 23 లక్షలు ఖర్చు

పురపాలక సంఘంచే 8పథకాలుఆమోదం

(స్వకీయ విలేఖరి)

ఏలూరు, మార్చి 23: ఏలూరు పట్టణం ప్రస్తుత జనాభా లక్షాఎనిమిది వేలకూ, రోజుకి తలసరి 30 గాలన్ల మంచి నీరు సరఫరా అయ్యేటట్లుగా ప్రస్తుత మంచి నీటిసరఫరా పథకాన్ని అభివృద్ధి చేసేందుకు 23.8 లక్షల ఖర్చు అయ్యే 8 పథకాలను, ఏలూరు పురపాలక సంఘం వారు, 16న జరిగిన సమావేశంలో ఆమోదించారు. సమావేశానికి శ్రీ మోతుకృష్ణారావు అధ్యక్షత వహించారు.

ఈ పథకానికి అవసరమైన మొత్తంలో జీవిత బీమా సంస్థవారు యిది వరకే రు. 11.75 లక్షలు అప్పు యిచ్చి యున్నారు. మిగతా 12.10 లక్షలలో పురపాలక సంఘం వారు, 3.74 లక్షలు పథకం పూర్తి అయ్యాకనే చెల్లించవలసి వుంటుంది. వెంటనే అవసరమయ్యే 8.36 లక్షలకు, పురపాలక సంఘం నిధుల నుండి ఖర్చుచేయుటకంగీకరిస్తూ తీర్మానం చేశారు.

పథకం వివరాలు

ఈ పథకంలో, వేసవిలో నీటి సరఫరా సమంగా కొనసాగించే నిమిత్తం నీరు నిలువ చేసికొనుటకు 3వ నీటి చెర్వు నిర్మాణానికి 4 లక్షలు, కబాడేగూడెం ప్రాంతంలో నీటి సరఫరా అభివృద్ధికి ఎత్తు రిజర్వాయరు నిర్మాణానికి 3.75 లక్షలు (ఈ రిజర్వాయరులో 3 లక్షల గాలన్ల నీరు నిల్వ చేయవీలుంటుంది. కబాడేగూడెంలో 18 అంగుళముల వ్యాసంగల మెయిన్ పైపులు వేయుటకు 5.26 లక్షలు, నీటివడపోత నిమిత్తం మరొక సెకండరీ ఫిల్టర్ నిమిత్తం [illegible] 6 లక్షలు గాలన్ల నీరు వడ పోయగలదు.) ఈ పంపునీటిని పంపు చేసే నిమిత్తం యంత్రముల కొనుగోలుకు 0.60 లక్షలు, కాలువనీటిని చెర్వులలోకి పంపు చేసే యంత్రముకు రు. 0.30 లక్షలు, యితర అభివృద్ధి కార్యక్రమము, సెంట్రేజీ ఛార్జీలు వగైరాలకు 7.54 లక్షలు ఏర్పాటు చేయబడ్డాయి. ఈ పథకం పూర్తి అయ్యితే, రోజుకు పాస్ ఇనుక వడపోత తొట్లద్వారా 9 లక్షలు, మొదటి మెకానికల్ వడపోత ద్వారా 6 లక్షలు, 2వ మెకానికల్ వడపోత ద్వారా 6 లక్షలు మొత్తం 21 లక్షలు గాలన్ల నీరు పట్టణానికి సరఫరా అవుతుంది.

ఇంట్లో పంపుల పంపకం

ప్రభుత్వ పారిశుద్ధ్యశాఖ ఇంజనీరు వారు పట్టణంలో ఇండ్లకు వేసే నిమిత్తం కొత్తగా 144 పంపులను మంజూరు చేశారు. ఈ పంపులను పంచడంలో ఈ క్రింది విధానాన్ని పురపాలక సంఘంవారామోదించారు. ప్రతి పురపాలక సంఘ సభ్యునికి 3 పంపులను తన వార్డులో పంచిపెట్టేందుకు, ప్రతి ఆల్డర్‌మెన్‌యున్న 1 పంపుపెట్టేందుకు అధికారమిచ్చారు. ఈ పంపిణీ చేయడంలో సభ్యులు సంఘానికి విరాళ మిచ్చిన వ్యక్తులకే పంపు యివ్వాలి. అందున గూడ వారి దరఖాస్తుల ముందు వెనుకనిబట్టి ముందు దరఖాస్తు చేసిన వారికే మంజూరు చేయాలి. అయితే ప్రత్యేక పరిస్థితులలో ఒక పంపు విషయంలో మాత్రం ఈ నిబంధనను ఉల్లంఘించ వచ్చు—పంపుకు యివ్వవలసిన విరాళం 500 లుగా నిర్ణయిస్తూ, యిది వరలో 250 గా నిర్ణయించిన తీర్మానం రద్దు చేయబడ్డాయి — 6 పంపులను ప్రజాహిత సంస్థలకు, మత సంస్థలకూ యివ్వవలెను. 6 పంపులు పురపాలక సంఘ ఉద్యోగులకు, వారిస్వంత పేరుమీద వున్న యిండ్లకు విరాళం లేకుండా వారి దరఖాస్తుల ముందు వెనుకలను బట్టి యివ్వవలెను. 6 పంపులను, తమ స్వంత యిండ్లలో యీ నరకు పంపులు లేని పురపాలకసంఘసభ్యులకు విరాళంలేకుండా, యివ్వవలెను. ఇలా యివ్వడంలో ఆ సభ్యుని సమర్థత, సంఘసభ్యునిగా సేవచేసిన కాలము, విరాళము ఇవ్వగల సమర్థత మొదలైన విషయాలుపరిగణనచేయాలి. 13పంపులు, సంఘాధ్యక్ష, ఉపాధ్యక్షులు తమ ఇష్టానుసారము. పాచ్చు మొత్తం విరాళంగా ఇచ్చినవారికి ఇవ్వవచ్చును. సభ్యులు తమ కివ్వబడిన కోటాను 3 నెలలలోగా యిచ్చివేయాలి. ఈ తీర్మానాన్ని శ్రీ ఎస్. ఇ. బర్డర్ ప్రతిపాదించగా శ్రీ ఎల్. శ్రీరామ్‌ప్రసాద్ బలపర్చారు. (వ్య. ప.)

ఆంధ్ర ఒరిస్సా సరిహద్దు

(1 వ పేజీ తరువాయి)

ఒక విలేఖరి "లేదని ఎక్కడా పదమ్ [illegible] చేయడం మొదలైనవి.

"దాదాపు ఒక సంవత్సరంపాటు ప్రతిపాదన బాకీపడినాము. 1967లో సార్వత్రిక ఎన్నికలు జరుగుతున్నాయి. ఈ గ్రామాలలో ఎన్నికల అధికారులను నిర్వహించవలసివచ్చినప్పుడు మానాన్ని ప్రకాశంజిల్లా, కలెక్టరు వెళ్లి బుచ్చారు. ఈ విషయమై ఒరిస్సా ప్రధాన ఎన్నికల అధికారికి వ్రాయగా ఆయన ఒరిస్సా ప్రభుత్వం వైఖరిని పునరుద్ఘాటించారు. దానిపై ఈ వ్యవహారాన్ని కేంద్ర దేశీయాంగమంత్రి దృష్టికి ఒరిస్సాముఖ్యమంత్రి దృష్టికి తెచ్చాము.

"ఈ వ్యవహారాన్నిగురించి పరిశీలనజరిపి ఒక పరిష్కారాన్ని సాధించడంకోసం రెవిన్యూబోర్డు సభ్యుల హోదా తో సమానమైనటువంటి హోదాగల సీనియర్ అధికారులతో ఒకసమిష్టి బృందాన్ని రెండు రాష్ట్రప్రభుత్వాలు నియమించాలని దేశీయాంగమంత్రి సూచించారు. కేంద్ర దేశీయాంగమంత్రి సూచన ఆమోదయోగ్యంగా కనిపించలేదు. ఆ సంగతినే దేశీయాంగమంత్రికి తెలియపర్చడం జరిగింది.

"ఒరిస్సా ముఖ్యమంత్రి 23—6—67 తేదీన ఒక లేఖ వ్రాశారు. సరిహద్దు సంఘం నియామకం కోసం కేంద్రాన్ని ఉభయులంకదిలించాలనిఆయనసూచించారు. ఒరిస్సాప్రభుత్వం అనుమతితోనే ఉభయ రాష్ట్రాలమధ్య విస్పష్టంగా గుర్తించబడిన సరిహద్దు ప్రకారం కోటగ్రామాలు నిస్సంశయంగా ఆంధ్రప్రదేశ్‌లోనివే అయినందువల్ల ఈ ప్రతిపాదనను మనం ఒప్పుకోలేదు.

"మన అధికారులు కోటెయ్ గ్రామంలో పోలీసు స్టేషనును నెలకొల్పడంపట్ల అభ్యంతరం తెలుపుతూ, ఒరిస్సా ముఖ్యమంత్రి 8—9—1967న నాకు ఒక తంతి పంపారు. ఉభయరాష్ట్రాల రెవిన్యూబోర్డుల సభ్యులు ఈ వ్యవహారాన్ని పరిశీలించాలని ఆ తంతిలో పునరుద్ఘాటించారు. ఈ తంతి తర్వాత కేంద్ర దేశీయాంగమంత్రి దగ్గరనుంచి 9—9—67న ఒక లేఖ వచ్చింది. 1942 లో జరిగిన సరిహద్దు గుర్తింపు సరిగ్గా జరగలేదని ఒరిస్సా ప్రభుత్వం భావించినందువల్ల, ఉభయ ప్రభుత్వాల సీనియర్ అధికారుల ఉమ్మడి బృందంతో వ్యవహారాన్ని పరిశీలింపజేయుదగునని అయన సూచించారు. నేను 1967 నవంబర్ నాల్గవ తేదీన దేశీయాంగమంత్రికి ఒక లేఖను వ్రాస్తూ [illegible] యిదివరకే అవలంబించిన వైఖరిని పునరుద్ఘాటించాను. ఇరాంటి ఉమ్మడి తనిఖీద్వారా సరిహద్దు సమస్యను తిరుగదోడడానికి ఉద్దేశించిన ఎలాంటిచర్య అయినా అప్రస్తుతమని, రెండు రాష్ట్రాలమధ్య వున్న మైత్రిసంబంధాలు దెబ్బతినగలవని నేను స్పష్టం చేశాను. ఆ తర్వాత దేశీయాంగ మంత్రినుంచి ఎలాంటి సమాచారం రాలేదు. 1968 మార్చి 12వ తేదీన సభలో నేను చెప్పినట్లుగా ఈ గ్రామాలు మన రాష్ట్రంలో అంతర్భాగమని, ఈ విషయంలో ఎలాంటి సందేహం లేదని నేను మరొకమారు చెబుతున్నాను."

ఇజ్రేల్ చర్య: మండలి ఖండన

(1 వ పేజీ తరువాయి)

యుద్ధంగా [illegible] కొనడానికి వీలుగా, [illegible] బాటు [illegible] ప్రతిఘటనా భూమి [illegible] ఎంచేతనూ [illegible], ఇజ్రేలు [illegible] పిల్చి, చెశారు.

ఇజ్రేల్ తిరస్కృతి

ఇజ్రేలు ప్రతిపాదిస్తూ [illegible] జోర్డాన్‌పై [illegible] ఖండిస్తూ భద్రతామండలి గతవారం [illegible] ఉంచిన తీర్మానాన్ని ఇజ్రేలు త్రోసిపుచ్చింది. సైనికచర్య పునరావృతం కావచ్చునని సమితికి ఇజ్రేలు హెచ్చరించింది.

ఇజ్రేలు సమితి నియమావళిలోని నిబంధనకు లోబడి వ్యవహరించినదని, అరబ్ గెరిల్లాల దాడులనుంచి ఆత్మరక్షణకుగాను మాత్రమే చర్యలు తీసుకొన్నదని ఇజ్రేలీ రాయబారి యహ్ చెకోవా పునరుద్ఘాటించారు.

పశ్చిమాసియా యుద్ధానికి యుద్ధం గడిచ్చోస్తే పుట్టదని, అరబ్‌దేశాలు ఇజ్రేల్‌పై నిర్దాక్షిణ్యంగా ఈ యుద్ధాన్ని జరుపుతున్నాయని ఆయన అన్నారు.

వర్ధమానదేశాలకు సాంకేతిక విజ్ఞానం

(1 వ పేజీ తరువాయి)

కొత్త అంతర్ ప్రభుత్వ సంస్థ ప్రస్తావన లేకుండా తీర్మానాన్ని సవరించవలసిందని, లేక పోతే తీర్మానంలోని ఇతర ముఖ్య భాగాలుకూడా తిరస్కరించబడతాయని తీర్మాన ప్రతిపాదకులకు సూచించింది.

పరిశీలక బృందం నివేదికను, తీర్మానాన్ని 'గుర్తించడం మాత్రమే' చేయాలన్న తమ తీర్మానాన్ని ముందుగా చెప్పామని అమెరికా ప్రతినిధి ఒత్తిడి చేయడంతో వర్ధమాన దేశాలు తమకు ఎదురైన ప్రసంగాన్ని గుర్తించాయి.

అమెరికా ప్రతినిధి అభ్యర్థన్ని వోడించేందుకుగాను, అప్పుడు చిలీ ప్రతినిధి ఒక తీర్మానాన్ని ప్రతిపాదిస్తూ, మరో సభ కార్యక్రమాలపై నిబంధనలలోని 42వ నిబంధన క్రింద సమయం ముగించివేయాలని చెప్పారు

ఈ ప్రతిపాదనను బ్రెజిల్ సమర్థించింది. మహాసభ అధ్యక్షుడు, కార్యదర్శితో సంప్రదించి, "ముగింపు తీర్మానానికి" ఇతర తీర్మానాలన్నింటికన్నా ప్రథమస్థానం యివ్వవలసి ఉంటుందని తీర్పు ఇచ్చి దానిని వోటింగ్‌కు పెట్టారు.

ఈ తీర్మానానికి అనుకూలంగా 76 వోట్లు, దాని ప్రతికూలంగా ఒక్క వోటుకూడా పడలేదు. అటు తరువాత వోటింగ్‌లోపాల్గొన్న సభ్యులు [illegible] వోటింగ్‌కు పెట్టగా, ఆ తీర్మానం [illegible] జడింది. తీర్మానానికి అనుకూలంగా 20వోట్లు, [illegible] 15 [illegible] వోటింగ్‌లో పాల్గొనలేదు.

ఆ తర్వాత, పై తీర్మానాలకు ముందు దాఖలయిన మిగిలిన తీర్మానాలు చేపట్టబడింది. 'ముసాయిదా తీర్మానాన్ని' మహాసభ కార్యనిర్వాహక సంఘమైన వాణిజ్య, అభివృద్ధి బోర్డుకు తదుపరి సమావేశానికి జరపాలియించాలని ఈ తీర్మానం కోరింది.

ఈ తీర్మానాన్ని వోటింగ్‌కు పెట్టగా, అనుకూలంగా 67 వోట్లు వచ్చాయి. 15 దేశాలు వోటింగ్‌లో పాల్గొనలేదు.

బెంగాల్ అసెంబ్లీ అధికారాలు రాష్ట్రపతికి పత్రం

బిల్లులు లోగోవడ ఆమోదం

న్యూఢిల్లీ, మార్చి 26: పశ్చిమబెంగాల్ సంబంధించిన పత్రంతోపాటు, రాష్ట్ర పార్లమెంటుసభ్యుల సలహాసంఘంతో సహా వారి స్థానిక, కార్యాలయాలు [illegible] మంత్రి [illegible] ప్రకటించి [illegible] ఆమోదించిన [illegible] సంఘం [illegible] ప్రయోజనాలు [illegible] సంఘం [illegible] ఆమోదించిన [illegible] ఉద్దేశ్యం [illegible] ప్రకటించారు. [illegible] ఆమోదించకపోయినా, రాష్ట్రపతి [illegible] సంఘం [illegible] ప్రయోజనాలు [illegible] వారు [illegible] సంఘాన్ని [illegible] చేయాలన్న ఉద్దేశ్యం [illegible] ఆమోదించబడిన [illegible] రాష్ట్ర [illegible] సభలో [illegible] యిచ్చారు.

ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వం

పెండరు నోటీసు

ఎలెక్ట్రిసిటీ డిపార్టుమెంటు

మాచ్‌ఖండ్ హైడ్రోఎలెక్ట్రిక్ జాయింట్ స్కీమ్

పెండరింగ్ అమ్మకము

ఈ క్రింద తెలిపిన వివిధ స్థలములలో మాచ్‌ఖండ్, జాలాపుట్, విశాఖపట్నం హెచ్ (ట్రాన్స్‌ఫార్మర్యార్డు వద్ద) మాచ్‌ఖండ్ హైడ్రో ఎలెక్ట్రిక్ జాయింట్ స్కీమ్‌కు చెందిన మిగులు స్టోర్సు అమ్మకమునకు సీలువేసిన పెండర్లు ఈ క్రింది సంతకపుదారునిచే విశాఖపట్నంలోని స్టేట్ ఎలెక్ట్రిసిటీబోర్డువారి ఎడ్మిన్‌స్ట్రేటివ్ భవనములోని తమ కార్యాలయమునందు 25—4—1968 న మ. 3 గంటలవరకు స్వీకరించి, అదేరోజు పొద్దుగ్రైన పెండర్లు లేక వారి అనుమతి పొందిన ప్రతినిధుల ఎదుట తెరువబడును.

నెం.	సామగ్రి వివరము	స్టోర్సు వున్న స్థలము & సుమారు ఖరీదు			పెండరు సెట్టుఖరీదు
		మాచ్‌ఖండ్	జాలాపుట్	విశాఖపట్నం	
		రు.	రు.	రు.	రు. పై.
1.	స్విచ్చర్లు, ట్యూబులు.	14,000	38,000	--	3—58
2.	ఎలెక్ట్రికల్ గూడ్స్, కేబుల్సు మరియు పరికరములు.	62,000	—	1,054	3—58
3.	ఇనుము, ఉక్కుసామగ్రి.	83,000	10,500	61,000	3—58
4.	స్టోరీ మరియు కన్‌స్ట్రక్షన్ ఎక్విప్‌మెంటు అనగా మిక్చర్స్, కంప్రెషర్స్, వించెస్ వగైరా.	2,55,000	2,90,200	—	5—10

పై తెలిపిన ఖరీదును నగదుగా ఈ క్రింది సంతకపుదారుని కార్యాలయము కాష్‌కౌంటర్‌లో చెల్లించగిగాని లేక మనిలర్డరు లేక డిమాండుడ్రాఫ్టుద్వారా చెల్లించి లేక ప్రభుత్వ ట్రెజరీలో 'P W. III Other remittances — Receipts on account of Superintending Engineer, operation (Generation Wing) Vijag" వారి ఖాతాలో చెల్లించి పెండరు ఫారములను ఈ క్రింది సంతకపుదారుని కార్యాలయమున 1—4—1968 న అన్ని పనిదినములలోనూ అటుతర్వాత తీసుకొనవచ్చును. చెల్లించిన పెండరుసెట్టు ఖరీదు ఎట్టిపరిస్థితులలో రాపము యివ్వరు. పెండరుసెట్టు బక్కొక్క స్టోర్సు విడివిడిగా లభించును.

మాచ్‌ఖండ్ ప్రాజెక్టు, వాల్తేరు రైల్వే స్టేషనుకు 120 దూరములో నున్నది సామగ్రి "వున్నవి వున్నట్లే వున్నచోటనే" అనేదర్థమిత విక్రయము జరుగును.

(సం.) టి. రమణారావు,
సూపరింటెండింగ్ ఇంజనీరు,
ఆపరేషన్ సర్కిల్, విశాఖపట్నం.

తంతి : VIDYUTHSAKA
ఫోను : 2307 & 2410

ఎంతో సౌఖ్యముగా గడ్డము చేసుకోండి

పామోలివ్ షేవింగ్ బ్రష్షుకు ప్రత్యేకముగా తయారు చేయబడిన సైలాస్ కుచ్చులు దండుగ పలన బ్రష్షు పెత్తగా, మొత్తముగా ఉంటుంది. గడ్డమునకు నల్బు మరుగు అగునా అంటు కొనేటా యీబ్రష్షు పరిపక్వతగల ఆకారములో తయారుచేయబడినది. దీని హెగ్గైన ప్లాస్టిక్ పిడి కూడ మీద పెట్టుకొంటారు—దీనిని పట్టుకొనుట మంచిదనీ, తుర్రవరచుట తేలిక!

నల్బు మరుగును ఎక్కువగా, సికరీగా పట్టేటి బ్రష్—చాలా కాలము మన్నుతుంది కూడ!



ఎల్లప్పుడూ సౌఖ్యముగా గడ్డము చేసుకొనుటకు నేడే ఒక పామోలివ్ షేవింగ్ బ్రష్షును కొనండి

"అఘోర పరిశ్రమలు"

మరి మీ పరిశ్రమ మాట ఏమిటి!

"సెంట్రల్" మీ అఘోర పరిశ్రమల సేవచేయుటకు సిద్ధముగా యున్నది.

మీ వద్ద చక్కని దిట్టమైన మంచి ప్లాను ఉన్నను లేక మీ పరిశ్రమ అభివృద్ధి కోసము గాని లేక మీ పరిశ్రమ సాంకేతిక అభివృద్ధి కోసము గాని మీరు వెంటనే "సెంట్రల్" ను కలిసి సంప్రదించి తగిన ద్రవ్య సహాయము పొందండి.

ది సెంట్రల్ బ్యాంక్ ఆఫ్ ఇండియా లిమిటెడ్

రిజిస్టర్డ్ ఆఫీసు, మహాత్మ గాంధి రోడ్డు, బొంబాయి-1.

వి. సి. పటేల్,
జనరల్ మేనేజర్,

సి. వి. శర్మ, చీఫ్ ఏజంటు
రాజా రంగయ్యప్పారావు వీధి

'గోవధను తక్షణమే నిషేధించాలి'

పూరీ శంకరులు ఉద్ఘాటన: కుటుంబ నియంత్రణ పథకంపట్ల తీవ్ర నిరసన

('ఆంధ్రపత్రిక' ప్రతి ధి) హైదరాబాద్, మార్చి 24: పూరీ గోవర్ధనపీఠం జగద్గురు శంకరాచార్య నేడిక్కడ ఎగ్జిబిషన్ క్లబ్‌లో జరిపిన పత్రికాగోష్ఠిలో మాట్లాడుతూ, దేశంలో గోవధను వెంటనే నిషేధించాలని ఉద్ఘాటించారు.

గోవధను నిషేధించడం అత్యవసరమని ప్రజల విజ్ఞప్తులను ప్రభుత్వం పట్టించుకోపోతే రెండేళ్ళ క్రితం జరిపిన విధంగా తాము ఆందోళన ప్రారంభించగలమని శ్రీ శంకరాచార్య చెప్పారు.

గుజరాత్ శాసనసభ గోవధను నిషేధిస్తూ తీర్మానం ఆమోదించినదని ఆ తీర్మానాన్ని కేంద్రప్రభుత్వానికి పంపినదని, మనిషిని చంపితే ఆ చేరానికి ఏ విధంగా శిక్ష విధిస్తారో అదే విధంగా గోవును వధించిన వారిని కూడా శిక్షించాలని ఆయన చెప్పారు.

ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వం కూడా శాసనసభలో గోవధ నిషేధంబిల్లు జాగు లేకుండా ఆమోదించబడేటట్లు చూడవలసిందిగా ఆయన విజ్ఞప్తి చేశారు.

కుటుంబ నియంత్రణ గురించి ప్రశ్నించగా, జగద్గురు సమాధానమిస్తూ, కుటుంబ నియంత్రణ పథకాన్ని తాను వ్యతిరేకిస్తున్నానని హిందువులెవరూ వేసెక్టమీ ఆపరేషను చేయించుకొనడానికి ముందుకు వచ్చరాదని అన్నారు.

జనాభాలో ఒక భాగానికి ప్రభుత్వం అన్యాయం చేస్తున్నదని, ముస్లిములు, క్రైస్తవులు సంఖ్యకంటే ఇంతర మత వర్గాల జనాభా తగ్గిపోయేటట్లు చూస్తున్నదని ఆయన విమర్శించారు.

మరొక ప్రశ్నకు సమాధానమిస్తూ, లూప్ వాడకాన్ని కొంతవరకు సహించవచ్చునని, ఆర్థిక పరిస్థితి దృష్ట్యా దీన్ని కొంతవరకు అర్థం చేసుకోవచ్చునని, కాని వేసెక్టమీ ఆపరేషను పథకం సహించరానిదని జగద్గురు పేర్కొన్నారు.

ప్రజావాక్యం

హైదరాబాదు, మార్చి 24: దేశవ్యాప్తంగా వుద్యమం సాగినప్పటికీ గోవధను పూర్తిగా నిషేధించలేకపోయిన ప్రభుత్వాన్ని పూరీ శంకరులు నేడిక్కడ నిశితంగా విమర్శించారు.

అఖిలభారత సనాతన ధర్మ సమావేశం ఏర్పాటు చేసిన గోరక్షా సమ్మేళన్ సభలో జగద్గురు శంకరాచార్య (గోవర్ధన పీఠాధిపతులు) గోవధ నిషేధించాలని, ప్రభుత్వం దేవాలయాల నిర్వహణలో జోక్యం చేసుకోరాదని అన్నారు.

ప్రభుత్వం హిందువుల మతధర్మాల నిర్వహణలో జోక్యం కల్పించుకోవటంవల్ల ఆయన నిరసన తెలిపారు.

భారతదేశంలో ఎవేషియనిలు హిందూ వ్యతిరేక, భారతజాతీయవ్యతిరేకవర్గాలు చేస్తున్నారని, ఆదివాసులను, హరిజనులను మతం మార్చేస్తున్నారని శ్రీ శంకరులు విమర్శించారు.

ఆంధ్ర ప్రభుత్వం గోవధ నిషేధించాలని ఆయన విజ్ఞప్తి చేశారు. అటు తర్వాత యీ సమావేశం ఒక తీర్మానం ద్వారా కేంద్ర ప్రభుత్వానికి పూర్తిగా గోవధను నిషేధించాలని విజ్ఞప్తి చేసింది.

మరో తీర్మానంలో వీరు ఆంధ్ర ప్రభుత్వాన్ని కూడా గోవధ నిషేధం పుత్తర్వులు జారీ చేయమని అడిగారు.

—:o:—

దాళ్వాకు దోమకాటు

తణుగు, మార్చి 22: దోసపాడు సమీపంలోగల పొములపాడులో ఎక్కువభాగం దాళ్వాసాగు జరిగింది. పరిసర గ్రామాలకన్నా ఇక్కడ పాలాలు ఏపుగా ఉన్నాయి. కాని వీటిలో మందురు పైర్లకు దోమకాటు వల్ల నష్టం వాటిల్లుతుంది. దోమ నివారణకై రైతాంగం ఎండ్రిన్ మున్నగువాటిని ముమ్మరంగా వాడుతున్నారు.

ప్రపంచ శాంతికై శతకుండి యజ్ఞం

ఏప్రిల్ 3 నుంచి 7 వరకు అహమ్మదాబాద్‌లో

అహమ్మదాబాద్, మార్చి 25: "జాతీయ అంతర్జాతీయ శాంతి సాధన కోసం" ఏప్రిల్ 3 వ తేదీనుంచి 8వ తేదీవరకు యిక్కడ స్వామి నారాయణ వర్గం చేయనున్న 'శతకుండి యజ్ఞం'లో దాదాపు ఆరువందలమంది వేదపండితులైన బ్రాహ్మణులు పాల్గొననున్నారు.

గుజరాత్ గవర్నర్ శ్రీ శ్రీమన్నారాయణ ఈ యజ్ఞానికి ప్రారంభోత్సవం చేస్తారు.

ఈ యజ్ఞాన్ని ఏర్పాటు చేస్తున్న స్వామీ సత్యప్రకాష్‌దాస్ జీమహంతి నిన్న యిక్కడ పత్రికా విలేకరుల సమావేశంలో ప్రసంగిస్తూ అంతర్జాతీయ రంగంలో రాజకీయఅనిశ్చితస్థితి ఉద్రిక్తత పెచ్చరిల్లుతున్న కాలంలో, బాధిత మానవాళికి ప్రశాంతి కలుగజేయడంలో యిలాంటి యజ్ఞాలు ఎంతగానో తోడ్పడతాయని పేర్కొన్నారు.

యజ్ఞం విజయవంతం కావాలని కోరుతూ, ఉపరాష్ట్రపతి శ్రీ వి. వి. గిరి, నేపాల్‌రాజు మహేంద్ర, పంజాబ్, మధ్యప్రదేశ్, మైసూరు రాష్ట్రాల గవర్నర్లు, ఐక్యరాజ్యసమితి ప్రాంతీయ ఉపప్రతిని శ్రీ ఫెడరిక్ డే, బొంబాయిలోని పశ్చిమజర్మనీ కౌన్సిల్ డాక్టర్ ఆర్. కునిష్, పెక్కుమంది మంత్రులు శ్రీ సి. రాజగోపాలాచారివంటి ప్రముఖులు సందేశాలు పంపారు.

—:o:—

శ్రీశైలక్షేత్రం అభివృద్ధి

దేవస్థాన ధర్మకర్తల మండలి అభ్యర్థన

("ఆంధ్రపత్రిక" ప్రతినిధి)

హైదరాబాద్, మార్చి 24: శ్రీశైల దేవస్థానం ధర్మకర్తల మండలి అధ్యక్షులు, సభ్యులు ముఖ్యమంత్రి శ్రీ కాసు బ్రహ్మానందరెడ్డిగారికి, దేవాదాయ శాఖామంత్రి శ్రీ రుద్రరాజు రామలింగరాజు ప్రభృతులకు మొన్న ఒక విజ్ఞప్తి పత్రాన్ని సమర్పిస్తూ, "ఇప్పుడైనా దేవాదాయ చట్టాన్ని సవరించైనా తిరుమల—తిరుపతి దేవస్థానం ధర్మకర్తలకుపున్న అధికారాలు తమకుకూడా ఇప్పించాలని" కోరారు.

ఈ దేవస్థానం ఆదాయం సాలీనా రు. 30 వేలనుంచి రు. 30 లక్షలదాకా పెరిగిందని, అయితే ఈ దేవాలయానికి ఆదాయంఉన్నన్ని బస్సులవారే. కనుక 14 బస్సులకుమించి ఇప్పుడు బస్సులు లేవుకనుక, శ్రీశైలంనుంచి బెంగుళూరు కడపమీదుగా తిరుపతి, విజయవాడ, అదోని పట్టణాలకు బస్సులు నడిపే అనుమతి ఇప్పించమని కోరారు. కొత్తగా నిర్మిస్తున్న బ్రహ్మానందరాయ గోపురం ఇంకా పూర్తికావలసి వున్నదని, శివాజీ హరిహరాయ గోపురాలు పునర్నిర్మాణం కావాలని, ఒక్క కృష్ణదేవరాయ గోపుర పునర్నిర్మాణం పూర్తి అయిందని, ఉద్ధరణ కార్యక్రమానికి ఇంకా నిధులు కావలసి ఉన్నదని కూడా తెలియజేశారు.

మంచినీరు సరఫరాకోసం ప్రజారోగ్యశాఖవారికి దేవస్థానశాఖవారికి దేవస్థానంవారు మూడు లక్షల రూపాయల దాకా బకాయిలు చెల్లించవలసి వున్నదని, అది చెల్లించుకునేస్థితి లేదు కనక అది రద్దుచేయాలని, రేటు తగ్గించాలని కూడా వారు కోరారు.

ఇప్పుడున్న రిజర్వాయరు 40 వేల గ్యాలను లు తోడటానికి సరిపోతుందని, అందువల్ల ల్లు గ్యాలనులు నీరు సరఫరా చేసే రు. 53 వేలు ఖర్చు కాగల మరో రిజర్వాయరును ప్రభుత్వమే నిర్మాణం చేయాలని కూడ అందులో కోరారు.

శ్రీశైలంలో మురుగునీటి పారుదల పనత కూడా చేయమని విజ్ఞప్తి చేశారు. దేవస్థానానికి రెండువేల ఎకరాల అడవి భూమి ఇప్పించాలని, ఇదివరకు ముఖ్యమంత్రి ఏర్పాటుచేసిన సమావేశంలో తీర్మానించి వుండగా, 115 ఎకరాలే ప్రభుత్వం కేటాయించడం చాలదని కూడా విజ్ఞప్తి పత్రంలో పేర్కొనబడింది.

హిందీ చిత్రాల నిర్మాణం మద్రాసులోకూడా బంద్

బొంబాయి నిర్మాతల నిర్ణయానికి సంఘీభావం

మద్రాసు, మార్చి 24: భారత నిర్మాతల సంఘంవారితో సంప్రదింపులు జరిపిన తర్వాత మద్రాసులోని హిందీచిత్రాల నిర్మాతలుకూడా బొంబాయి నిర్మాతల మార్గాన్నే అనుసరించి, ఎగ్జిబిటర్‌లు తమ షర్తులకు అంగీకరించని పక్షంలో చిత్రాల నిర్మాణాన్ని ఆపివేయడానికి నిర్ణయించుకున్నారు.

మధ్య భారత్‌లో, తూర్పు పంజాబ్‌లో, ఢిల్లీ, ఉత్తరప్రదేశ్‌లలో ఎగ్జిబిటర్‌లు అద్దెలు ఎక్కువగా అడుగుతున్న కారణంగా కనీసగ్యారంటీల విషయంలో ఉత్పన్నమైన వివాదం ఫలితంగా నిర్మాణాన్ని నిలుపుదలచేయాలని మద్రాసు హిందీ నిర్మాతలునిర్ణయించినట్లు తెలుస్తోంది.

దక్షిణ భారత చలనచిత్ర స్టూడియోల సంఘం అధ్యక్షులు శ్రీ ఎ. ఎల్. శ్రీనివాసన్ తాము బొంబాయి నిర్మాతలకు అన్నివిధాల సహకారం ఇవ్వదల్చుకున్నామని ప్రకటించారు.

ఎగ్జిబిటర్‌లు, డిస్ట్రిబ్యూటర్‌లు తమ యొక్క న్యాయసమ్మతమైన షర్తులకు అంగీకరించలేకపోయినట్లయితే నిర్మాణం ఆపివేయడమేగాక పాత ప్రింటులుకూడా యివ్వబోమని వారు ప్రకటించారు.

బొంబాయిలో మార్చి 31 నుంచి ఫిలిం నిర్మాణం ఆగిపోతుందని నిర్మాతల సంఘంవారు తమ నిర్ణయాన్ని పునరుద్ఘాటించారు.

పూనా హోటళ్ళకు శివసేన శ్రీముఖం

పూనా, మార్చి 25: హోటళ్ళలో తమ బండారాల ధరలను నాలుగు రోజులలోగా 25 శాతం తగ్గించక పోతే, తమ వాలంటీర్లు శాంతియుత ప్రదర్శనలు జరుపగలరని, శివసేన పూనాశాఖ నిన్న హోటల్ యజమానులకు శ్రీముఖం జారీ చేసింది.

శివసేన తూర్పు విభాగం అధ్యక్షుడు శ్రీ సుభాష్‌సర్వగోడ్, మరి నలుగురు నాయకులు విడుదల చేసిన సమిష్టి ప్రకటనలో ఈ విషయం వెల్లడించబడింది.

హోటళ్ళలో తమ బండారాల ధరలను నిరంతరం పెంచడం పట్ల పూనా నగర పౌరక సంఘంలోని ఒక్క సభ్యుడు కూడా వ్యతిరేకత ప్రకటించకపోవడం ఆశ్చర్యకరంగా వున్నదని ఈ ప్రకటన పేర్కొన్నది.

నేరస్థుని దౌర్జన్యం

మీర్జాపూర్, మార్చి 24: తనకు జైలు శిక్షను విధించిన న్యాయమూర్తిపై ఒక నేరస్థుడు నిన్న దాడి చేశాడు. న్యాయమూర్తి ప్రాణాలతో బయటపడినట్లు తెలియవచ్చింది.

మేజిస్ట్రేటు శ్రీ ఎస్ సెంద్రపాల్ ఆ ముద్దాయికి రెండు నెలల కఠినశిక్ష విధించిన వెంటనే నిందితుడు [illegible]

సేకరణ ధరలు క్రమంగా తగ్గింపు

జగ్‌జీవన్‌రాం ప్రకటన: ఆహార ధాన్యాల రవాణాపై నిర్బంధాలు కొనసాగింపు

బెంగుళూరు, మార్చి 24: ఆహారధాన్యాల సేకరణ ధరలను క్రమంగా తగ్గించదలచినట్లు కేంద్ర ఆహారశాఖామంత్రి శ్రీ జగ్జీవన్‌రామ్ నేడిక్కడ కాంగ్రెస్ కార్యకర్తల సమావేశంలో మాట్లాడుతూ చెప్పారు.

ధాన్యాల సేకరణ ధరలను పెంచడం జరుగదనీ, ఆహారధాన్యాల రవాణాపై నిర్బంధాలనుకూడ తొలగించేది లేదనీ శ్రీ జగ్జీవన్‌రాం తెలిపారు. ఆహారధాన్యాల ధరలు బాగాపడిపోతున్నప్పుడు, సేకరణ ధరలను పెంచడానికి తగిన కారణాలు లేవనీ, పలురాష్ట్రాలు సేకరణ ధరలు చాలావరకు మద్దతు ధరలే అనీ అన్నారు.

ప్రభుత్వం నిర్ణయించిన సేకరణ ధరలు ఎక్కువగానే ఉన్నాయంటూ, ఈ ధరలను క్రమంగా తగ్గించదలచుకున్నానని చెప్పారు. ప్రస్తుతం ధరలు హెచ్చు తగ్గులుగా ఉన్నాయనీ, ఇవి త్వరలోనే స్థిరత్వాన్ని పొందగలవనీ ఆయన అన్నారు.

ప్రభుత్వ ఆహార విధానంవల్ల ధరలు పెరుగుతాయన్న భయం చెందవలసిన పని లేదంటూ, ప్రభుత్వం ఇప్పుడు తనవద్ద ఉన్న ధాన్యాలతో మార్కెట్‌ను ముంచెత్తగలదనీ, అందువల్ల ధరలను మనకు ఇష్టమైనంత మేరకు తగ్గించే పరిస్థితిలో ప్రభుత్వం ఉన్నదనీ అన్నారు. క్రిందటి ఏడాది తాము నిస్పృహయులమనీ, కాని ఈ ఏడాది తప్పులుచేసే ఎలాంటి వర్తకునయినా శిక్షించగలిగే పరిస్థితిలో ఉన్నామనీ ఆయన అన్నారు.

—:o:—

పనామా అధ్యక్షుని పదవీచ్యుతి

పార్లమెంటు చర్య

పనామా సిటీ, మార్చి 25: రాజ్యాంగాన్ని ఉల్లంఘించి, రాజకీయ కార్యకలాపాలలో పాల్గొంటున్నారన్న నేరంపై అధ్యక్షుడు మార్కో రోబెల్స్‌ను పనామా జాతీయ శాసనసభ (పార్లమెంటు) నిన్న పదవీచ్యుతుణ్ణి కావించింది.

శ్రీ రోబెల్స్ రెండు సంవత్సరాలపాటు ప్రభుత్వ పదవులను నేటినీ నిర్వహించరాదని జాతీయ శాసనసభ ఉత్తర్వు జేసింది.

సభలో నిన్న జరిగిన కార్యక్రమాలను ప్రభుత్వ పక్ష సభ్యులు బహిష్కరించారు. ప్రథమ ఉపాధ్యక్షుడు మార్స్ డెల్గాడ్‌ను అధ్యక్షునిగా నియమించవలసివుంటుందని శాసనసభ నిర్ణయించింది.

అయితే పార్లమెంటు ఏమిచేసినప్పటికీ, తన పదవీకాలం ముగిసే వరకు అంటే అక్టోబర్ వరకు తాను పదవిలోనే వుండదలచానని సెనార్ రోబెల్స్ అన్నారు.

పార్లమెంటు తీసుకునే ఎలాంటి చర్యనైన సుప్రీంకోర్టు ధృవీకరించవలసి వుందని ఆయన చెప్పారు.

నిన్న సభకు హాజరైన 30 మంది డిప్యూటీలలో 29 మంది శ్రీ రోబుల్స్ పదవీచ్యుతికి అనుకూలంగా వోటుచేశారు. ఒకరు మాత్రం పదవీచ్యుతి సందర్భంలో అనుసరిస్తున్న పద్ధతికి అభ్యంతరం తెలిపారు.

శివసేన

(4 వ పేజీ తరువాయి)

మంది పార్టీ కార్యకర్తలను యిటీవల పార్టీనుంచి బహిష్కరించింది.

కాంగ్రెస్ పార్టీ, రిపబ్లికన్ పార్టీల ఎన్నికల పొత్తువల్ల, పరస్పర అసూయాగ్రస్తమైన బి. పి. సి. సి. మహారాష్ట్ర, పి. సి. సి. సన్నిహితమైనవాయి. గత సార్వత్రిక ఎన్నికలలో యిలాంటి పొత్తుకు ఎం. పి. సి. సి. అనుకూలత వ్యక్తం చేయగా, బి. పి. సి. సి. నాయకుడు శ్రీ ఎస్. కె. పాటిల్ దాన్ని వ్యతిరేకించారు. ప్రస్తుతం ఆ పొత్తు కుదరడం వల్ల పెక్కుమంది రాష్ట్ర మంత్రులు, ఎం. పి. సి. సి అధికారులు పార్టీ అభ్యర్థుల కోసం ప్రచారోద్యమం సాగిస్తున్నారు.

ఎన్నికలు దగ్గరపడుతున్న కొద్దీ సభలో ప్రతిరోజు సభలు జరుగుతున్నాయి. పోటీ చేస్తున్న పార్టీల కార్యకర్తల మధ్య స్వల్ప మైన సంఘర్షణలు జరుగుతున్నాయని కూడా తెలియ వస్తున్నది. ప్రవర్తనా నిబంధనావలి అనుసరించవలసిందనీ, దవర్జన్యాన్ని నివారించ వలసిందని నగర పోలీసు కమీషనర్ శ్రీ మోదక్ పార్టీలకు విజ్ఞప్తి చేశారు.

ప్రతి పార్టీ తనదే మెజారిటీ అని చెప్పుకుంటున్నప్పటికీ, ఫలితాన్ని వూహించి చెప్పడం కష్టం. ఈశాన్య బొంబాయి నియోజక వర్గం గెల్చుకొనడంలో కాంగ్రెస్‌కు తోడ్పడిన శివసేన యిప్పుడు కాంగ్రెసును వోడించడానికి ఉద్యమించింది. మహారాష్ట్ర వోట్లపై ఆధారపడిన సమితిబలం, శివసేన రంగంలోకి రావడంవల్ల తగ్గిపోయింది. శివసేన కమ్యూనిస్టు వ్యతిరేకతను ప్రకటించి, కమ్యూనిస్టుపార్టీని తొలగించడానికి కృత నిశ్చయంతో పని చేస్తున్నది. కమ్యూనిస్టులు ఆ సవాలును ఎదుర్కొనడానికి కృతనిశ్చయతో ఉన్నారు. (యు. ఎన్. ఐ.)

బెంగుళూరులో తమిళ థియేటర్‌పై రాళ్లు

బెంగుళూరు, మార్చి 24: కొంతమంది అల్లరిరౌడీలు యిక్కడ తమిళ చిత్రం ప్రదర్శనజరుగుతూవున్న ఒక థియేటర్‌పై రాళ్లు విసిరారు. ఒక తమిళ పోస్టర్ కాల్చివేశారు. ఈ సంఘటన పోలీసులు వచ్చే వేళకు పారిపోయారు.

నాగభూమిలో పరిస్థితి

ఉన్నతోద్యోగులచే స్వయంగా దర్యాప్తు

షిల్లాంగ్, మార్చి 24: కేంద్రప్రభుత్వ ఉద్యోగుల బృందంఒకటి తమ సాధారణ పర్యటన కార్యక్రమంలో నేటిమధ్యాహ్నం ఇక్కడికి వచ్చారు. వీరిలో దేశీయాంగశాఖ కార్యదర్శి శ్రీ ఎల్. డి. సింగ్, విదేశవ్యవహారాలశాఖ కార్యదర్శి శ్రీ టి. ఎన్. కౌల్, విదేశ వ్యవహారాల శాఖలో నాగభూమి లో విభాగపు ఉపకార్యదర్శి శ్రీ కంపానీ ఉన్నారు.

ఈ బృందం ఇక్కడ రాజభవన్‌లో కొంతసేపు ఆగిన తర్వాత కొహిమాకు బయలుదేరి వెళ్లింది.

నేటి సాయంకాలం కొహిమాలో వీరు కొంతమంది ప్రముఖులను కలిసికొని, రేపు ఇంఫాల్‌కు వెడతారు. ఇంఫాల్‌లోని పరిస్థితులను వీరు స్వయంగా పరిశీలిస్తారు.

"మేనక"

త్రివేండ్రం, మార్చి 24: ఇక్కడకు సమీపాన గల 'తూంబా' రాకెట్ ప్రయోగశాలలో 'మేనక' అనే రాకెట్‌ను విజయవంతంగా ప్రయోగం చేశారు. దీనిని యిక్కడి యింజనీర్‌లు తయారుచేశారు. వాతావరణ పరిశోధనలకు దీని ప్రయోగింపబడింది.

మీ భూసార పరీక్ష ఉచితం!

మీ పొలంలో మొక్కల పోషకపదార్థాలు చాలా ఉంటాయి. పైరుల పెరుగుదల వీటి మీద ఆధారపడివుంటుంది. రసాయనిక ఎరువులు భూమిలో లోపించిన దినుసుల్ని భర్తీ చేస్తాయి. మొక్కలు పైరు ఏపుగా పెరిగేందుకు, భూసారాన్ని రక్షించడానికి సహాయ పడతాయి. సరియైన అంచనా లేకుండా ఎరువులు వేయడంవల్ల ఆశించినఫలితం రాదు. గుణ మిచ్చే ఎరువును సరిగా నిర్ణయించాలంటే శాస్త్రీయంగా భూసారపరీక్ష చేయాలి.

ఉచిత భూసార పరీక్ష

ట్రాంబేవద్ద సమగ్రంగా అమర్చబడిన లాబొరేటరీలో నిపుణులు మీ భూసారపరీక్ష చేస్తారు. మీకు శ్రమగాని, ఖర్చుగానీ ఏమీఉండదు. మీరు చేయవలసిందల్లా మీ పొలంమట్టిని కొంచెం శాంపిల్ పంపించడమే. మీ పొలానికి ఏ ఎరువు వాడవలసింది, ఎలా వాడవలసింది వివరిస్తూ మా నిపుణుల సలహాలు అందిస్తాము. పాటించండి. మీ భూములు విరగపండుతాయి.

పొలంలో శాంపిల్ ఎలా తీయడం, భూసారపరీక్షకు ఎలా పంపడం స్పష్టంగా తెలియచేసే ఉచిత కరపత్రాలకొరకు ఈ చిరునామాకు వ్రాయండి.

ప్రాంతీయ ఆఫీసు ట్రాంబే యూనిట్
ది ఫెర్టిలైజర్ కార్పొరేషన్ ఆఫ్ ఇండియా లిమిటెడ్
6-10-173, ఫతేమైదాన్ రోడ్డు, హైదరాబాద్. ఫోను: 37816

Kiran



Printed and Published for Nageswara Rao Estates (Private) Ltd., by S. Radhakrishna at the Andhra Patrika Press, Gandhi Nagar, Vijayawada-3. Editor: S. Sambhu Prasad. Phone: Vijayawada 5661, 5226.